Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol. 30. Andhra Patrika Madras, Monday, 3-5-43 No. 26

ట్యూనీసియా యుద్ధం :

యుద్ధం మరల స్తంభించినది

అచ్చటచ్చట మిత్ర సేనల తిరోగమనము

లండను, మే 2:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇట్లువ్రాయుచున్నాడు:—

"శత్రువశమందున్న ఉత్తర ట్యూనీసియాలో జరుగుచున్న యుద్ధములో మొదటి దశ ముగిసినది. అహోరాత్రములు పోరి ఉభయులసేనలు అలసి ప్రస్తుతము విశ్రాంతి తీసికొనుచున్నవి. ప్రస్తుతము యుద్ధము చేయకపోయినను త్వరలో మరల భీకరయుద్ధము సాగించుటకు సన్నద్ధమగుచున్నవి. సన్నాహములు పూర్తికాగానే రెండవదశ ప్రారంభమగును. జర్మనులు, దెబ్బకు పడిపోరురని తలచుట పొరపాటు. ఇక్కడనున్న జర్మను సైనికులలో అగ్రగణ్యులైనవారు వున్నారు. కంకణములో ప్రాణమున్నంతవరకు పోరవలెనని వారికి హిట్లరు ఆజ్ఞ. ప్రతి అంగుళపు భూమిని వారుప్రాణప్రదముగా రక్షించుకొనెదరు. కాని నేడు కాకున్న రేపైనను ట్యూనీసియా నుండి వదలిపోక తప్పదనియు, బ్రిటిషువారికి డన్‌కిర్కువద్ద పట్టినగతి తమ కిక్కడ పట్టుననియు వారు గుర్తెరిగినట్లు, ఖైదీలుగా చిక్కిన, వారి సైనికులవద్ద దొరికిన కాగితములద్వారా తెలియవచ్చినది. ఇంతవరకు జర్మనులు పారిపోవునపుడు బ్రిటిషువారు తమను వెన్నాడకుండ నిరోధించుటకు బలమైన మరఫిరంగుల సైనికదళములను తమ వెనుకనుంచుచు వచ్చిరి. ఇకముందును ఈ విధముగానే యుద్ధముచేయుచు వారు క్రమముగా తిరోగమనము సాగించవచ్చును. కాని ఒక్కమారుగా పారిపోవుజాడ కనపించదు."

మిత్రసేనల తిరోగమనములు

ఉత్తరట్యూనీసియా దక్షిణ ప్రాంతమున గౌరాడాకు ఉత్తరమున గాబెల్లాట్ ప్రదేశమున జెనాల్‌వద్ద బ్రిటిషువారు ఆక్సిసు సేనల తీవ్రప్రతిఘటనమునకు లోనై ఒక మైలు వెనుకకు తగ్గిరి.

ఎన్‌ఫిడెవిల్లీకి వాయవ్యమున పోరుచున్న అమ్మమ బ్రిటిషుసైన్యము కొద్దిగా వెనుకకు పోయినట్లు ఆర్జీయర్సు రేడియోప్రకటించెను

ఉత్తరట్యూనీసియా మధ్యభాగమున, మెటూరుప్రదేశమున, సిడినీరీకు తూర్పున గల కెబెల్‌టార్లాంటుకు దక్షిణముగా నున్న రెండు చిన్న కొండలను పట్టుకొన్న అమెరికనుసేన ఆ కొండలను వదలిపెట్టి వచ్చివేసినట్లు మిత్రమండలి ప్రకటన తెలుపుచున్నది.

మెటూరు ప్రదేశమున అమెరికనుల రెండు లక్ష్యములు

మెటూరుకుపోవు మార్గమును చక్కచేసికొనుటతోపాటు సిడిఇలెమ గ్రామముపైన కూడ అమెరికనులు ఫిరంగులు ప్రయోగించి, సిడిఇలెమనుండి ఉత్తరట్యూనీసియా ఉత్తరభాగములోని గారాయి టాచ్‌కెలు సరస్సుకు ఒకరోడు పోవుచున్నది.

జెబెల్ టారెవాంటు స్వాధీనము

మెటూరు సమీపమునగల జెబెల్ టార్లాంటు కొండలలో ముఖ్యభాగమగు, 609 వ కొండ అని ప్రసిద్ధికహించిన కొండను అమెరికనులు నిన్నరాత్రి 1 గంటకు స్వాధీనపరచుకొనిరి. వీరి శౌర్యాతిశయమును ఆలెగ్జాండరు సేనానిచాలా గొప్పగా ప్రస్తుతించెను. జెబెల్‌టార్లాంటు తమచేతి క్రిందకు వచ్చుటవల్ల మెటూరు వంకకు పోవు అమెరికను సేనకు పని తేలికయైనది. ఈకొండలలో దాగి ఇరువైపులనుండి తమపై జర్మనులు ఫిరంగిగుండ్లు ప్రేల్చెదరను భయము ఇక అనవసరము.

మెటూరు ప్రదేశమున యుద్ధము

మెటూరుకు కొంతదూరమున దక్షిణమున గల మెటూర్సాకు పనిపడుచున్న బ్రిటిషు సైన్యము కొండకొరకు యుద్ధము తెరిపిలేకుండ యుద్ధము జరుగుచున్నది.

మెడ్జెజ్ ఎల్ బాబు ప్రదేశమున బ్రిటిషు నష్టము

ఇంకను దక్షిణమున మెడ్జెజ్ ఎల్ బాబు నకు ఈశాన్యమున సిడి అబ్దుల్లా కొండను ప్రస్తుతము బ్రిటిషు సైన్యము వదలుకొన్నది. జర్మనులిచ్చుట తీవ్రముగా తిరుగుదాడిగా వించుటవల్ల ఇట్టి ఫలితము కలిగెను.

మెడ్జెజ్ ఎల్ బాబుకు ఆగ్నేయమున బ్రిటిషుసేన జర్మనుల మూడు తిరుగుదాడులకు సరియైన సమాధానము చెప్పినది. ఎచ్చటనైనను స్థిరపడుటకు శత్రువుకు వ్యవధియొసగుట లేదు.

బిజర్టా మార్గమున

ఉత్తరట్యూనీసియా దక్షిణభాగమున పాంటు హూఫాసు బౌ అరాడా గేబెల్లాటు ఎల్‌ఫెడవిల్లి ప్రదేశములను, ఉత్తర ట్యూనీసియా మధ్యభాగమున టెబూర్బా మెటూరు మెడ్జెజ్ ఎల్ బాబు ప్రదేశములను యుద్ధభూములుగా మారగా, ఉత్తర ట్యూనీసియా ఉత్తరభాగమున బిజర్టావంకకు నడచు అమెరికనుసైన్యము బిజర్టాకు వైరృతిగాగల గారాయిటాన్‌కెల్ సరస్సుకు 6 మైళ్లదూరమగు ప్రదేశమరగొప్ప శత్రుసేనతో తలపడెను. అమెరికనులను ఆపుటకై శత్రువు ఇచ్చటికి పెద్దసేనను పంపెను.

ఫ్రెంచి సేన

పాంటు హూఫాసుకు దక్షిణమున మొదట నెలకకు త్రోయబడినను ఫ్రెంచిసేన వెట్టుకొని ముందుకుపచ్చెను.

ట్యూనీసియా యుద్ధములో మిత్రమండలి విజయము సమీపగతమని ఉత్తరాఫ్రికా ఫ్రెంచి హైకమిషనరగు జీరోగా రుపన్యసించుచు ఫ్రాన్సు మొదట ఓడిపోవుటకు కారణము కార్మికజనమును సరిగా ఉపయోగించి తగినంతగా ఆయుధోత్పత్తి చేయకపోవుటయేనని వక్కాణించిరి.

ట్యూనీసియా కోస్తాను కాపలాకాయుచున్న మిత్రమండలి యుద్ధనావలు బాన్ అగ్రయుద్ధ రెండు చిన్న జర్మను యుద్ధనావలను ఒక పరకుల నావను టార్పిడో ప్రయోగముచేత ముంచివేసెనని.

మెటూరు ఆక్రమణము విజయమునకు కీలకము

లండను, మే 3:—

ఒక అమెరికను వ్యాఖ్యాత యిట్లు చెప్పెను:—

"మెటూరునుండి ట్యూనిసు బిజర్టాలకు మార్గములు కలవు కనుక దానిని ఆక్రమించినచో ఆ రెండు పట్టణముల వంకకు మిత్రసేనలు పయనము సాగించి ట్యూనీసియా యుద్ధమును ముగించవచ్చును. మెటూరుకు ఇంకను అమెరికనుసేన 14 మైళ్ల దూరమున నున్నది. ఇంకను కొండల పరుసలకు పట్టుకొన్నగాని ఆ 14 మైళ్లు గడచుటకు వీలు లేదు."

మధ్యధరా సముద్రంలో 204 శత్రునావల నష్టం

లండన్, మే 2:—

ఉత్తరాఫ్రికాలో మిత్రసేనలు దిగినప్పటినుండి బ్రిటిషు జలాంతర్గాములు 204 శత్రునావలను ముంచుటలో లేక పెడగొట్టుటలో గావించెనని అడ్మిరాల్టి ప్రకటన దలుపుచున్నది. వాటిలో అనేకనావలు ట్యూనీసుకు శత్రువుల సామగ్రి కొంపోవు చుండెను.

రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గం

క్రొత్తనియామకాలు - పోర్టుఫోలియోల మార్పు

ఢిల్లీ, మే 2:—

రాజుగారి ఆమోదముతో సర్ మహమ్మదు అజీజుల్ హకుగారు, డాక్టరు యస్. బి. ఖరే, సర్ అశోకకుమార రాయిగార్లు రాజప్రతినిధి కార్యవర్గసభ్యులుగ నియమింపబడిరని నేటిదినము ఇండియా ప్రభుత్వప్రకటన వెలువడినది. సర్ ఎస్. ఇ. రంగనాథంగారు ఇండియా హైకమిషనరుగ నియమింపబడిరి.

పోర్టుఫోలియోల మార్పు

1. సప్లయిల శాఖాసభ్యుడు-సర్ రామస్వామి మొదల్యారుగారు కె. సి. ఎస్. ఐ. వీరిప్పుడు లండనులో యుద్ధ మంత్రివర్గంలో భారతదేశానికి ప్రతినిధిగా వున్నారు. వీరు తురిక వారాల వరకున్ను లండనులో యీ పదవిలోనే వుండి తర్వాత యిండియాకు వస్తారుగనక వీరికి బదులుగా మరి ఒకరిని యుద్ధ మంత్రివర్గంలో నియమించ వలసిన అవసరం యిప్పుడు కలగలేదు.

2. వాణిజ్యశాఖాసభ్యుడు-సర్ మహమదు అజీజులుహక్కుగారు. వీరిప్పుడు లండనులో భారతదేశ హైకమిషనరుగా వున్నారు. సర్ మహమదు అజీజులు హకుగారి స్థానంలో సర్ ఎస్. ఇ. రంగనాథంగారిని యిండియా గవర్నరుజనరలు లండనులో ఇండియాదేశ కమిషనరుగా నియమించాడు. వీరిప్పుడు లండనులో యిండియా మంత్రికి సలహాదారుగా నున్నారు. సర్ రంగనాథంగారి స్థానంలో మరికకరిని యిండియా మంత్రికి సలహాదారుగా నియమించడమును గురించి దొరతనంవారిప్పుడు ఆలోచిస్తున్నారు. ఎవరిని నియమించేదన్ని నిర్ధారణ కొగానే కొత్తగా నియమించబడ్డ వారిపేరును దొరతనంవారు ప్రకటిస్తారు.

3. ఆకాశవాణిశాఖాసభ్యుడు-సర్ సుల్తాను అహమదుగారు. వీరిప్పుడు రాజప్రతినిధి కార్యసంఘంలో న్యాయశాఖాధ్యక్షుడుగా వున్నారు.

4. న్యాయశాఖసభ్యుడు - సర్ అశోక సమారరాయిగారు, వీరిప్పుడు బెంగాలులో అడ్వకేటు జనరలుగా వున్నారు.

5. ఓవరుసీస్ శాఖసభ్యుడు - డాక్టరు ఎస్. బి. ఖరేగారు.

లండను పైమ్సుపత్రిక ఆమోదం

లండను, మే 3:—

రాజప్రతినిధి కార్యసంఘంలో యిప్పుడు కొత్తగా నియమించబడిన సభ్యులను గురించి యీ వాళ్ళ పొద్దున్న వెలువడిన లండను టైమ్సు పత్రిక సంపాదకీయంలో ఆమోదం తెలుపబడెను.

"రాజప్రతినిధి కార్యసంఘం గొప్ప అధికారంలోకూడిన ప్రజాప్రతినిధి సంఘమై వున్నది. రెండు నెలలనుండి యీ సంఘంలో కొంతమంది సభ్యుల పదవులు ఖాళీగా వున్నాయి. వీటికి యిప్పటివరకున్ను కొత్తవారిని నియమించకపోవడంవల్ల దురదృష్టకరమె. ఇప్పుడు వీటికి కొత్త ప్రతినిధులను నియమించారు. ఇందువల్ల ఇండియా దొరతనం వారు బాగాపనిచేయడానికి కొత్త అవకాశాలుకూడా కలుగుతాయి. యుద్ధసంబంధమైన అవస్యకతలను సమకూర్చడమే యిప్పుడుకూడా యిండియా దొరతనంవారికి ముఖ్యతమమైన కర్తవ్యంగా వుండిగాని పునర్నిర్మాణ రంగంలో ఉపయుక్తమైన ప్రారంభ కార్యాలను జరపడము యుద్ధసంబంధమైన అవస్యకతలనుసమకూర్చడానికి అసంగతంగా వున్నదని రుజువుకాలేదు. ఇండియాలో పడమటి భాగంలో చిన్నచిన్న సామంత సంస్థానాలు వందలకొలదిగా వున్నాయి. ఎక్కువ అభివృద్ధిని కలుగజేస్తూవున్న పెద్దపెద్ద సంస్థానాలతో యీలాటి చిన్నసంస్థానాలు కలిపివేయబడునని యీ మధ్యనే వక్రప్రకటన చేయబడెను. పైన తెలుపబడిన కార్యసాధనకు యిదివరకే నిదర్శనంగానే వుంది. ఒక పక్షమునకు మాత్రమే సంబంధించిన పనియొక్క ఫలితాలు కొద్దిగానే వుంటాయిగాని యివి చాలా ఖచితమైనవిగానే వుండవలెను.

ఇండియాలో యేర్పడిన రాజకీయ సంబంధమైన అవస్థంభనమును తొలగించడానికి యిటువైపు సప్రయోజకమైన పని చేయడం విషయంలో దొరతనమువారు అశ్రద్ధచేయరన్న ఆశ యింకా చాలా గట్టిగానేవుంది.

దక్షిణ ఆఫ్రికా భారతీయుల నిరోధము

ఇండియాప్రభుత్వ ప్రకటన అసంతృప్తికరము

నేటాలు ఇండియన్ అసోసియేషను అధ్యక్షుని కేబిలు

న్యూఢిల్లీ, మే 2:—

నేటాలు ఇండియన్ అసోసియేషను అధ్యక్షుడు లోఖాతుగారు డర్బనునుండి చాలమంది భారత నాయకులకును, ప్రజాహిత సంస్థలకును ఈ క్రింది కేబిలు వార్త పంపిరి:—

భారతీయులకు ప్రతిబంధకములు కలుగకేయుచు యూనియను ప్రభుత్వము వారు మోదించిన శాసనముపై ఇండియా ప్రభుత్వమువారు గావించిన ప్రకటన చాల అసంతృప్తికరముగాను, నిరుత్సాహకరముగాను వున్నది. 1939 సం॥ లో ట్రాన్సువాలులో తాత్కాలికముగా ప్రవేశపెట్టబడినట్టియు, 1941 సం॥లో మరల రెండు సం॥ములు అమలుపరుపబడినట్టియు, మరల నిరుపు మూడుసంవత్సరములవరకు అమలుపరుపబడుచున్న శాసనముయొక్క పుట్టుపూర్వోత్తరములు ఇండియాప్రభుత్వమువారికి తెలిసియే యున్నవి. అప్పటిస్థితిని తాత్కాలికముగా స్తంభింపజేయుటయే శాసనముయొక్క ఉద్దేశ్యమైనట్లు యూనియను ప్రభుత్వమువారు ప్రకటించినను, స్పష్టమైన శాసనముయొక్క లక్షణములే దానియందుండెను. ఇందువిషయమై యేర్పరుపబడిన ఫెడరేషను, మున్సిపలు, బ్రూడు కమిషనుల సిఫారసులను లెక్కచేయక యూనియను ప్రభుత్వమువారు చట్టము చేసిరి. ట్రాన్సువాలులో భారతీయులు ప్రవేశింపరేదని బ్రూడు, మున్సిపలు కమిషనులు నిశ్చితముగా నిర్ణయించియుండెను.

భారతీయులకు అంగీకారము కాదు

నేటాలులో స్థితిగతులను స్తంభింపజేయుటకు యిప్పుడు గావింపబడిన శాసనము భారతీయుల కెంతమాత్రమును అంగీకారము కాదు. శాసనపూర్వకముగ నియమము చేయుటకు సంప్రదాయ పద్ధతి గావించు పద్ధతి అప్రతిహతమైనది. ఇప్పుడు డర్బనుకు వర్తింపజేయబడు బిల్లు అనతికాలములో నేటాలు కంతటికిని వర్తింపజేయబడునని మేము భయమందుచున్నాము. డొమినియను పార్టీని వెర్బన్ కౌన్సిలును సంతృప్తిపరచు ఉద్దేశ్యముతోను, రాబోవు ఎన్నికలకొరకును భారతీయులకు అనర్థదాయకమగు బిల్లును గావించుచున్నారు. భారతీయుల గృహవాసౌకర్యములు విషయమై యేర్పరుపదలచిన కమిషను భారతీయులకు ఎరచూపుట కద్దేశింపబడినదియు, నేటాలులో భారతీయులను ప్రత్యేక గూడెములలో నుంచుట కదితోడ్పడుననియు తలంపబడుచున్నది.

భారతీయులను ప్రత్యేకస్థలములలోనుంచు పద్ధతిని 1885 సం॥ నుండి ట్రాన్సువాలులో నవలంబించుచున్నారు. ఈ పద్ధతి నేటాలు కుగూడ విస్తరింపబడునని తలచుటకు సపేతుకమైన కారణములు కలవు.

కేప్‌టౌను ఒడంబడికకు వ్యతిరేకము

ప్రస్తుతబిల్లు కేపుటౌను ఒడంబడికకు వ్యతిరేకము. ఈ ఒడంబడికయెట్లు పనిచేయునో, యెవ్వరు దానిని భంగపరిచినో కనుగొనుటకు కొండులేబిలుసభ జరుపవలెనని ఇండియా ప్రభుత్వము కోరవలయున్నది. ఉదాహరణను యూనియను ప్రభుత్వమువారు నిరాకరించుచో ఒడంబడికను రద్దుచేయవలెను.

ఇండియా ప్రభుత్వానికి ఒకమనవి

యూనియనుతో రాజ్యాంగ సంబంధములను ఇండియా ప్రభుత్వమువారు వదులుకొని విచక్షణపై నాధారపడియున్న ఈశాసనము దక్షిణ ఆఫ్రికా భారతీయులకు తమ చేతికైనట్లు ప్రతిఘటింప నియ్యకలెనని మనవి చేయుచున్నాము.

పాకిస్థాను కోరిక

జిన్నావైఖరికి కాంగ్రెసువారే బాధ్యులని

పంజాబు హిందూమహాసభలో ప్రసంగాలు

లయల్‌పూరు, మే 2:—

నేడు పంజాబురాష్ట్రీయ హిందూసభలో పాకిస్థానుకు సంబంధించిన తీర్మానమును ప్రతిపాదించుచు రాయ్‌బహదూర్ మెహర్‌చందు ఖానాగారిట్లు చెప్పిరి:—

స్వయంనిర్ణయాధికార సిద్ధాంతమును ఒక్కమతమువారికి మాత్రమే గాక అన్ని మతములవారికిని వర్తింపజేయుచో దానికి నేను ప్రతికూలుడనుకానను, మరే జాతివారూ తమదేశ విభజన కంగీకరింతురని తలపను. ఈ ఇష్టము 'ముస్లిము ఈజిప్టు' 'పోలీషు ఇష్టు'లను రెండుఖండములుగా విభజించుటకు జిన్నాగారంగీకరింతురా? ఎన్నడు అంగీకరింపడు. ఇట్టి సందర్భమున భారతదేశమును విభజింపవలెనని జిన్నాగారు రెండుకుకోరవలెను? దేశములో రక్తపాతము, అంతఃకలహములు కలుగునని జిన్నాగారు బెదరించుచున్నారు. కాని ఈ బెదరింపులకు హిందువులు భయపడరు. తమ మాతృదేశమును విభజించుప్రయత్నమును ప్రతిఘటించుటకు హిందువులు సర్వసిద్ధముగా నున్నారని యిందుమూలకముగా బ్రిటిషు ప్రభుత్వమువారిని హెచ్చరించుచున్నాను.

పాకిస్థానుకు కాంగ్రెసు బాధ్యత

తీర్మానమును సమర్థించుచు డా॥ సర్ గోకులచందు నరాంగ్‌గారిట్లు చెప్పిరి:—

జిన్నాగారిని, లీగువారిని సంతృప్తిపరచు పద్ధతిని కాంగ్రెసువారవలంబించుచుండిరి. పాకిస్థాను కోర్కెకు కాంగ్రెసువారి విధానమే కారణమని నా యభిప్రాయము. ఐనను, స్వప్నతుల్యమగు పాకిస్థాను ఆశయమెన్నటికిని కార్యరూపమునందాల్పదనియు, పాకిస్థాను యెన్నడు యేర్పడదనియు నేను దృఢముగా నమ్ముచున్నాను. కేంద్ర ప్రభుత్వములో మహమ్మదీయులకు 100 కి 50 వంతులు ప్రాతిస్వ్యమొసంగునట్లు హిందువులను బలవంతముచేయుటకై జిన్నాగారు పాకిస్థాను కోర్కె కోరుచుండెనని నాయుద్దేశ్యము. కేంద్ర ప్రభుత్వమందు మహమ్మదీయులకు అభిమానము చూపుటకు (పెయింటెడ్ యిచ్చుటకు) హిందువులెన్నడు అంగీకరింపరాదు.

గోస్వామి గణేశదత్తుగారు గూడ తీర్మానమును సమర్థించిరి.

అఖండ హిందూస్థాన నినాదములు మారుమ్రోగుచుండ తీర్మానము ఆమోదింపబడెను

'అజద్ పంజాబు' సిక్కులకు అనుమతి దెలుపునట్టియు) డ. ఆఫ్రికా భారతీయుల హక్కులకు భంగము కలిగించు శాసనము గానించినందులకు యూనియను ప్రభుత్వమువారిని విమర్శించుటట్టి మరి రెండు! తీర్మానములను సభవారు గావించిరి.

డా॥ ముఖర్జీ అంత్యోపన్యాసము

సభకు గమ్యస్థానము గావించుచు డా॥ ఎస్. పి. ముఖర్జీ గారిట్లు చెప్పిరి:—

"లాలా లజపతిరాయ్‌గారి జన్మభూమియగు పంజాబు సజీవముగానేయున్నదనియు తమ స్వేచ్ఛకును గౌరవమునకును భంగము కలిగింపని స్వతంత్రతను ప్రయత్నించుచో అట్టి ప్రయత్నములను ప్రతిఘటింప పంజాబువారు సిద్ధముగా నున్నారని పంజాబువారు బెంగాలుకును, ఇతర రాష్ట్రములకును ఒసంగిన నూతన సందేశములో నేను మరలి చెప్పుచున్నాను. ప్రస్తుత స్థితిలో రాజప్రతినిధికి దరఖాస్తులు పంపుటవల్ల ప్రయోజన మేమియు లేదు. వెలుపలివారి సహాయములేకుండ భారతీయులు స్వాతంత్ర్యము సంపాదింప వలసియున్నది.

అమెరికావారికి హెచ్చరిక

భారత స్వాతంత్ర్య పతాకప్రతిష్ఠ తగ్గించుటకు అమెరికాలో నిరంతర ప్రచారము జరుగుచున్నది. ప్రజాయత్త ప్రభుత్వపద్ధతి ప్రతినిధులుగా భారతదేశమునందుండు మేరు చో, ఈ దేశమునందు అమెరికావారు ఒకపక్షము వహింపక, భారతదేశ నిజస్థితులను తమదేశస్థులకు తెలియజేయవలసియున్నది.

పాకిస్థాను

పాకిస్థాను కోర్కె పంజాబులోనే బయలుదేరుటచేత, పంజాబులోనే దాని అంత్యక్రియలు జరుపవలసియున్నది. పాకిస్థాను అనుపెనుభూతము దేశములో విచ్చలవిడిగా సంచరింపకుండ చూచు భారము తమదేశ గౌరవమునందు నమ్మకముకల పంజాబీలపై నున్నది. పంజాబు హిందువులకు సరియైన వాయకులు లేరు. హిందువులు తమ స్వల్ప విభేదములను తొలగించుకొని హిందువుల ఐకమత్యమునకు పాటుబడవలెను. హిందూ సభలను బలపరుచుటకును, హిందువుల నేకముచేయుటకును నేను పంజాబులో ఒక నెలరోజు లుండెదను.'

లయల్‌పూరు మునిసిపాలిటీ వారును, ఇంకా 5,6 సంస్థలును డా॥ ముఖర్జికి ఆహ్వానపత్రములు సమర్పించిరి. సనాతనధర్మ పాఠశాలవారును హిందూ సర్వజీవన సభవారును రెండు కర్తులను, కొంతద్రవ్యమును ముఖర్జీ గారికి సమర్పించిరి.

లయల్‌పూరు మునిసిపల్ కమిటీవారు డా॥ బి. ఎస్. మూంజీ గారికి గూడ ఆహ్వాన పత్రము సమర్పించిరి.

రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గం

క్రొత్తనియామకాలు - పోర్టుఫోలియోల మార్పు

ఢిల్లీ, మే 2:—

రాజుగారి ఆమోదముతో సర్ మహమ్మదు అజీజుల్ హకుగారు, డాక్టరు యస్. బి. ఖరే, సర్ అశోకకుమార రాయిగార్లు రాజప్రతినిధి కార్యవర్గసభ్యులుగ నియమింపబడిరని నేటిదినము ఇండియా ప్రభుత్వప్రకటన వెలువడినది. సర్ ఎస్. ఇ. రంగనాథంగారు ఇండియా హైకమిషనరుగ నియమింపబడిరి.

పోర్టుఫోలియోల మార్పు

1. సప్లయిల శాఖాసభ్యుడు-సర్ రామస్వామి మొదల్యారుగారు కె. సి. ఎస్. ఐ. వీరిప్పుడు లండనులో యుద్ధ మంత్రివర్గంలో భారతదేశానికి ప్రతినిధిగా వున్నారు. వీరు తురిక వారాల వరకున్ను లండనులో యీ పదవిలోనే వుండి తర్వాత యిండియాకు వస్తారుగనక వీరికి బదులుగా మరి ఒకరిని యుద్ధ మంత్రివర్గంలో నియమించ వలసిన అవసరం యిప్పుడు కలగలేదు.

2. వాణిజ్యశాఖాసభ్యుడు-సర్ మహమదు అజీజులుహక్కుగారు. వీరిప్పుడు లండనులో భారతదేశ హైకమిషనరుగా వున్నారు. సర్ మహమదు అజీజులు హకుగారి స్థానంలో సర్ ఎస్. ఇ. రంగనాథంగారిని యిండియా గవర్నరుజనరలు లండనులో ఇండియాదేశ కమిషనరుగా నియమించాడు. వీరిప్పుడు లండనులో యిండియా మంత్రికి సలహాదారుగా నున్నారు. సర్ రంగనాథంగారి స్థానంలో మరికకరిని యిండియా మంత్రికి సలహాదారుగా నియమించడమును గురించి దొరతనంవారిప్పుడు ఆలోచిస్తున్నారు. ఎవరిని నియమించేదన్ని నిర్ధారణ కొగానే కొత్తగా నియమించబడ్డ వారిపేరును దొరతనంవారు ప్రకటిస్తారు.

3. ఆకాశవాణిశాఖాసభ్యుడు-సర్ సుల్తాను అహమదుగారు. వీరిప్పుడు రాజప్రతినిధి కార్యసంఘంలో న్యాయశాఖాధ్యక్షుడుగా వున్నారు.

4. న్యాయశాఖసభ్యుడు - సర్ అశోక సమారరాయిగారు, వీరిప్పుడు బెంగాలులో అడ్వకేటు జనరలుగా వున్నారు.

5. ఓవరుసీస్ శాఖసభ్యుడు - డాక్టరు ఎస్. బి. ఖరేగారు.

లండను టైమ్సుపత్రిక ఆమోదం

లండను, మే 3:—

రాజప్రతినిధి కార్యసంఘంలో యిప్పుడు కొత్తగా నియమించబడిన సభ్యులను గురించి యీ వాళ్ళ పొద్దున్న వెలువడిన లండను టైమ్సు పత్రిక సంపాదకీయంలో ఆమోదం తెలుపబడెను.

"రాజప్రతినిధి కార్యసంఘం గొప్ప అధికారంలోకూడిన ప్రజాప్రతినిధి సంఘమై వున్నది. రెండు నెలలనుండి యీ సంఘంలో కొంతమంది సభ్యుల పదవులు ఖాళీగా వున్నాయి. వీటికి యిప్పటివరకున్ను కొత్తవారిని నియమించకపోవడంవల్ల దురదృష్టకరమె. ఇప్పుడు వీటికి కొత్త ప్రతినిధులను నియమించారు. ఇందువల్ల ఇండియా దొరతనంవారు బాగాపనిచేయడానికి కొత్త అవకాశాలుకూడా కలుగుతాయి. యుద్ధసంబంధమైన అవస్యకతలను సమకూర్చడమే యిప్పుడుకూడా యిండియా దొరతనంవారికి ముఖ్యతమమైన కర్తవ్యంగా వుండిగాని పునర్నిర్మాణ రంగంలో ఉపయుక్తమైన ప్రారంభ కార్యాలను జరపడము యుద్ధసంబంధమైన అవస్యకతలనుసమకూర్చడానికి అసంగతంగా వున్నదని రుజువుకాలేదు. ఇండియాలో పడమటి భాగంలో చిన్నచిన్న సామంత సంస్థానాలు వందలకొలదిగా వున్నాయి. ఎక్కువ అభివృద్ధిని కలుగజేస్తూవున్న పెద్దపెద్ద సంస్థానాలతో యీలాటి చిన్నసంస్థానాలు కలిపివేయబడునని యీ మధ్యనే వక్రప్రకటన చేయబడెను. పైన తెలుపబడిన కార్యసాధనకు యిదివరకే నిదర్శనంగానే వుంది. ఒక పక్షమునకు మాత్రమే సంబంధించిన పనియొక్క ఫలితాలు కొద్దిగానే వుంటాయిగాని యివి చాలా ఖచితమైనవిగానే వుండవలెను.

ఇండియాలో యేర్పడిన రాజకీయ సంబంధమైన అవస్థంభనమును తొలగించడానికి యిటువైపు సప్రయోజకమైన పని చేయడం విషయంలో దొరతనమువారు అశ్రద్ధచేయరన్న ఆశ యింకా చాలా గట్టిగానేవుంది.

అమెరికా బొగ్గుగనుల పనివారి సమ్మె

తాత్కాలిక సమాధానము

వాషింగటను, మే 3:—

బొగ్గుగనుల పనివారు తగాగా పరిష్కారమయ్యేవరకు తాత్కాలికము రెండువారాలవరకు పనిచేయుచుండుటకు ప్రభుత్వంతో రాజీపడవచ్చారని కార్మిక సంఘాధ్యక్షుడు జాన్ లూయీగారు ప్రకటించిరి.

బొగ్గుగనుల పనివారి సమ్మెవల్ల విద్యుత్ శక్తి తగ్గుచేయుటకు కాలేజీల బొగ్గు విశేషముగా దొరకకపోవుటవలనే కారణమున తెనాలితాలూకా కనకదుర్గపేట గ్రామంలో పోలీసు వారికి దెబ్బలకి పడినట్లు పత్రికలలో ప్రకటించి పదిగుంటల తోట వెంకట సుబ్బయ్యగారి 6 గుడిసెలు కలిగించిన విధంగా మీకు తెలిపారు (స్వ వి)

డార్వినుపై పెద్ద జపాను విమానదాడి

శత్రువిమానాల నష్టం

సైరృతి పసిఫిక్కు, మే 3:—

ఆస్ట్రేలియాలోని డార్వినుతీరుపై 21 జర్మను బాంబువిమానాలు 110 జపాను పోరాట విమానాలు దాడిచేసి బాంబులు వేసెను. విమానాశ్రయంమీద బాంబులు వేసెను. అచట కలిగినవన్నటం అత్యల్పం మిత్రవిమానాలు ఎదిరించి పోరాడెను. 13 శత్రువిమానాలు పడగొట్టబడెను. మిత్రవిమానాలలోకూడా కొద్దిమంగా నష్టమయ్యెను.

జపాను నౌకానష్టం 1,25,000 టన్నులు

[illegible] వాషింగటను, మే 2: [illegible] జపాను నౌకలు [illegible] ప్రకటించెను. (నౌకల [illegible]

రష్యాయుద్ధం:

సర్వత్ర సోవియటు సంరంభము

క్యూబాక్ ప్రదేశములో ఉద్ధతి

మాస్కో, మే 1:—

కాకససులో క్యూబాక్ ప్రదేశమునుండి టామాక్ ప్రదేశములోనికి చొచ్చుకొనివచ్చుటలెనిన్‌గారి రష్యనుసేనల జర్మను రక్షణలను భేదించి వారి తిరుగుదాడులను భగ్నపరచెను. క్రమముగా విమానబలసహాయముతో ముందుకు సాగుచున్నవి. చాలా విమానములను ఫిరంగులను రష్యనులిచ్చటికి తెప్పించుకొనిరి. వారి బాంబరు విమానములు జర్మనుల ఫిరంగిస్థానములను వరుసగా ధ్వంసముచేయుచుండగా వారి ఫైటరు విమానము లిచ్చట శత్రువిమానములు లేకుండ వేటాడుచున్నవి.

యూక్రేను రంగం - జర్మనులు తలయెత్తు సూచనలులేవు

యూక్రేను రంగంలో డాన్‌టెట్సు తీరమున జర్మనులు పెద్దయుద్ధము మొదలు పెట్టదలచుటలేదని, ఇటీవల వారచ్చటినుండి టాంకుదళములను తొలగించి సాధారణ కాల్బలదళముల నుంచుటను బట్టి ఊహించవచ్చును.

మాస్కోరంగ దక్షిణభాగము

మాస్కోరంగ దక్షిణభాగమున ఓరెలుకు దక్షిణమున జర్మనుసేనలో దూరి ఆక్రమించుకొన్న ప్రదేశమును రష్యనులు తమ వశమందుంచుకొని యున్నారు. ఒక రష్యను పటాలము నేడు ఒక జర్మనుసేనను చెల్లాచెదరు చేసెను. కర్స్కు ఓరెలల మధ్యగల ప్రదేశముపై ఆధిక్యారమిచ్చు ఒక పెద్దకొండ రష్యనుల చేతిలోనే యున్నది.

ఓరెలు కుత్తరమున, ఓరెలు టూలాల మధ్యనుండి గొప్ప సోవియటు (రష్యను) సేన పురోగమనము సాగించవచ్చును. జర్మనులపై దెబ్బకొట్టెదమని స్టాలిను తమ ప్రసంగములో చెప్పినమాట ఉత్తమాటకాదు.

ఇతర రంగములలో

స్మాలెన్స్కు రంగమున రెజెవుకు పడమరను, లెనిన్‌గ్రాడు రంగమున ఇల్మెన్ సరస్సుకు దక్షిణమునను, రష్యను గస్తీదళముల చర్యలు ప్రబలమైనవి. ఫిరంగుల స్వరములు హెచ్చెను. ఇచ్చటను యుద్ధము రగల్కొనుటకు వనటకు ఇవి సూచనలు. లెనిన్‌గ్రాడుకు తూర్పున నోవా ప్రదేశమున జర్మను సైనిక స్థావరములపై సోవియటు సైనికుల దాడులు మెండయ్యెను.

రష్యను విమానదాడి

రాస్టావుకు పడమర ఒక రైలుస్టేషనుపై బాంబులు వేసి సోవియటు విమానములు మందుగుండ్లతో నిండిన రైళ్లను ధ్వంసము చేసిరి.

లెనిన్‌గ్రాడువైపు దెబ్బతీయుటకు ఫిన్లాండు తోడ్పడదు

స్టాక్‌హోము, మే 2:—

మానర్హీము గారు ఫిన్లాండు ప్రధాన సేనాని పదవికి రాజీనామా నివ్వలేదని దలుపుతూ గావించిన ప్రకటనతోపాటు లెనిన్‌గ్రాడుపై జర్మనులు తలపెట్టు దాడిలో ఫిన్లాండు ఎట్టి సహాయం చేయదలచలేదని కూడా ఫిన్లాండు అధికార వర్గాలవారు సమర్థనగా ప్రకటించియున్నారు.

రష్యానుండి హంగేరీ సేనల ఉపసంహరణము

హంగేరీ సేనాని వ్రకటన

స్టాకుహోం, మే 3:—

రష్యాలో జర్మనుపక్షమున పోరుచున్న హంగేరీసేనలిక అక్కడ పోరు సాగించనియయ, హంగేరికి తిరిగి రప్పింపబడునని యూ దేశపు సర్వసేనాని యగు జానీగారు ప్రకటించినట్లు స్కాండినేవియను వార్తాసంఘమునకు తెలిపినది. "ఇట్టి కష్టము వచ్చినను ఎదుర్కొనుటకు సిద్ధముగా నుండవలెను. రష్యనుల్లు ఏర్పడు ఉపద్రవమును గురించి చాలా జాగ్రత్తగా నుండవలెను" అని జానీగారు తమదేశ ప్రజలను హెచ్చరించిరి.

ప్రొఫెసర్ శంకూర్‌గారు యీ మధ్యను మరొకరికి బానుచేసిరి. వారిఫోటో పైన ప్రకటింపబడినది. వారిపేరు కే. మేరిగారు బర్మా, గ్లోస్టర్ రెజిమెంటు, 1 వ పటాలములో వారు ఇదివరలో కొత్వాల్‌గా నుండిరి. కె. మేరిగారు రెండు సంవత్సరాలుగా దుర్భరమైన "కీళ్ల వాతనొప్పుల"చే బాధపడుచుండిరి. ఎన్ని ఇంజక్షనులు తీసుకున్నా, ఎంతమంది, పెద్దపెద్ద డాక్టర్లవద్ద చికిత్స పొందినా ప్రయోజనం లేకపోయినది. చివరికి ప్రొఫెసర్ శంకూర్‌గారి యోగచికిత్సవల్ల ఆయనకు నయమైనది. వారు ఎంతో సంతోషించి, అదే వ్యాధిచే బాధపడువారి ప్రయోజనార్థమై, తన ఫోటోను ప్రచురించుటకు పంపారు. ఇపుడు వారు సెంట్ తామస్ మౌంటులో నున్నారు.

MAN OF WONDER

NOW IN MADRAS



ప్రొఫెసరు శంకూర్,

ప్రపంచఖ్యాతిగాంచిన భూతవైద్యుడు యోగి, రాజవైద్యుడు.

మీకుగల వ్యాధులు, మనోవిచారాలు భావజీవితవిషయాలలో వారిని సంప్రదించుడు. మీప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగును, మీముందే గ్రహాలతో సంభాషించి మీకు ఆశ్చర్యము కల్గించుదురు. దుష్టగ్రహాలనుగూ తప్పిస్తారు. ఆధ్యాత్మికశక్తితో సరాల బలహీనత, చెడురక్తము, మూర్ఛలు, అతిమూత్రము, పక్షవాతము మొదలైనవాటికి నయముచేయుదురు. పిచ్చి, మత్తు మొదలగు మానసికవ్యాధులను అమోఘంగా పోగొడ్తారు. రోగికి చికిత్స దూరాన్నుంచికూడా చేసి వ్యాధి పోగొట్టబడును.

షరా:—ప్రొఫెసరు శంకూర్‌గారు మద్రాసుకు క్రొత్తగాను, తన దివ్యయోగికతతో మానసికవ్యాధులను పోగొట్టుటయందు అగ్రగణ్యులని పేరు గాంచినవారు.

8 ప్రశ్నలు సంప్రదించుటకు రుసుము రు. 4.

సమయం: ఉదయం గం 8 ల నుంచి మధ్యాహ్నం గం 12 ల వరకు సాయంత్రం గం 4 ల నుంచి గం 6 ల వరకు.

షరా:—వేలకొలది మైళ్ళదూరాన్నుంచి, తన సహప్రసేత్రాలతో సమస్తం చూచి, మీ కన్నివిషయాలు చెప్పుదురు.

30, మౌంటురోడ్డు, మద్రాసు
(ఇంపీరియల్ బ్యాంకుప్రక్కన).

కావలెను

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

లైంపొరరీ సిబ్బందికి డ్రాఫ్ట్స్‌మెన్,

సర్వేయర్లు కావలెను. కనీసపుయోగ్యత—అప్పర్ సబార్డినేట్, మద్రాసు యింజనీరింగ్ శాఖలో లేక దానితో సమానమైనది. ప్రారంభజీతము రు 73/- లున్న (స్కేలు 73-3-91) డియర్‌నెస్ అలవెన్సు యివ్వబడును. వయస్సు, లోగడ సర్వీసు తెలియపరచుచు, మే 10-వ తేది లోగా దరఖాస్తు పెట్టుకొనుడు.

చీఫ్ ఇంజనీర్,
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, మద్రాసు.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలని కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంప్రదించుకొనండి. గనులూల ఫ్రెంచిగోల్డు ఒకటి ఫ్రాన్సుగా జులు, ఒకజత చెవిపోగులు, క్రొత్తమోస్తరు గుండారాలు రెండు శాంపిలుగా పంపబడును.

ఉదా:—ఆభరణాలు, ఎలక్ట్రోప్లేటింగ్ సామాగ్రులు ఉచితం. నేడే వ్రాసుకోండి. A(2-85)

THE ALLIED TRADERS,
(A. P.) P. B. 261, Lahore.

గంటలపంచాంగం

స్వభాను సం॥ చైత్ర బ॥ అమావాస్య
1943 సం॥ మే 4 మంగళవారం

సూ॥ అమా మ 3-35 భర రా 3-41 వర్జ్యం మ 1-1 ల 2-39 కు.

స్వభాను సం॥ వైశాఖమాస శు॥ ప్రథమ మే 5 బుధవారం

బు॥ ప్ర మ 3-38 కృత్తి తె 4-42 వర్జ్యం సా 4-11 ల 5-51 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ చైత్ర బ॥ చతుర్దశి
సోమవారము

కొత్త సభ్యులు

రాజప్రతినిధి కార్యవర్గానికి కొత్తగా ముగ్గురు సభ్యులను నియమించారన్నవార్త భారతప్రజల్లో సంతృప్తి కాదు గదా, ఇంచుకంత సంచలనం కూడా కలిగించదు. యం. యస్. ఆణే, యన్. ఆర్. సర్కారు, హెచ్. పి. మోడీలు రాజీనామా లిచ్చినందువల్ల రెండునెల్ల కిందట కార్యవర్గంలో మూడు ఖాళీలేర్పడ్డవి. సర్ మహమ్మద్ అజీజుల్ హేక్, సర్ అశోక కుమార్ రాయి, డాక్టరు యన్. బి. ఖరేగారలను నియమించడంచేత ఈ మూడుస్థానాలిప్పుడు భర్తీఅయినవి. పాతకాపులు విడిచిపెట్టి వెళ్లిన చెప్పల్లో కొత్త ఆసామీలు వచ్చి కాళ్లుపెట్టారు. సభ్యులెందరో రావచ్చు; సభ్యులెందరో పోవచ్చు. భారతప్రభుత్వం మాత్రం చెక్కుచెదరకుండా, మొక్కపోకుండా సాగిపోవలసిందే. ప్రభుత్వవిధానం మారనంతవరకూ, ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహించనంతవరకూ, రాజప్రతినిధి నిరంకుశుడై రాజ్యమేలేంతటివరకూ కార్యనిర్వాహక సభ్యులెవ్వరన్న విచారణే అనవసరం. బృహస్పతి అంతటి బుద్ధిమంతులు కావచ్చు, చాణక్యునంతటి రాజకార్యధురంధరులు కావచ్చు, స్వయంగా సభ్యులెందరైతే నేం ప్రజానుమతిలేని ప్రభుత్వయంత్రంలో వీరి వ్యక్తిత్వం ఎందుకూ కొరగాదు. సమర్థతలో గాని, స్వతంత్రతలో గాని, అనుభవంలో గాని ఆణే, సర్కారు, మోడీలకంటె కొత్తగా గద్దెనెక్కిన వారేమీ గొప్పవారు కారు. ఆణే, సర్కారు ప్రభృతుల స్థితి ఏమైందో! తమ పాటకు పల్లవి బాడినంతవరకు ప్రభుత్వంవారు ఆణే ప్రభృతులపే ప్లపయోగించుకున్నారు. వారిప్పుడైతే తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారో అప్పుడే వారి వారి పదవులకు తిలోదకా లిచ్చినట్లే. పూర్వం ఆణే, సర్కారు, మోడీలను పొగడినట్లే ఇప్పుడు ఖరే, హేకు, అశోకకుమారుల పైనగూడా అంత వారింత వారని బ్రిటిషుపత్రికలూ, ఎమెరీ ప్రభృతులూ ప్రస్తుతులు కురిపిస్తారనటానికి సందేహంలేదు. కాని, అతిరథులూ, మహారథులూ ఐనవారు మాత్రం చేయజాలిందేమి? తోకను కుక్క ఆడించగలుగుతుందే గాని కుక్కను తోక ఆడించ గలుగుతుందా? ప్రభుత్వ విధానంలో మార్పు రాకుండా, పరిపాలనను ప్రజానుకూలంగా చేయమని ప్రయత్నించడం కూడా అంత మాత్రమే.

ఒకప్పుడు కాంగ్రెసు పక్షంలో వుండి వేరయిన శ్రీ ఆణేగారు నిర్వహించిన ఖండాంతర భారతీయుల శాఖకు, అదేవిధంగా కాంగ్రెసు మంత్రిగావుండి కాంగ్రెసు నుండి చీలిపోయిన డాక్టరు ఖరేగారిని నియోగించడంలో ప్రభుత్వంవారు పాటించిన ఔచిత్యాన్ని ప్రజ లెంతవరకు గ్రహించగలరో లేక హర్షించగలరో మేము చెప్పలేము. ఈ వ్యక్తుల యోగ్యతా యోగ్యతలను గురించిన చర్చ ప్రస్తుతం అనావశ్యకమనే మా మతం.

భారతప్రజాభిప్రాయం ఎలావున్నా లండన్ 'టైమ్సు పత్రికకు' మాత్రం ఈ నూతన నియామకాలు అఖండమైన సంతృప్తిని కలిగించినవి. నూతనకార్యాచరణకు ఈ నియామకాలు గొప్ప అవకాశం కలిగించుతాయని 'టైమ్సు' ఆశిస్తున్నది. అత్యంతప్రధానమైన యుద్ధకార్యావసరాలు దేశపురోభివృద్ధికి అడ్డుతగలటంలేదని చెప్పుతూ, చిన్నచిన్న స్వదేశసంస్థానాలు పెద్దసంస్థానాలతో సమ్మేళనం చెందవలెనని రాజప్రతినిధి ఈ మధ్య చేసిన ఘర్మానాను 'టైమ్సు' పత్రిక ఇందుకు తార్కాణగా పేర్కొన్నది. భారతరాజ్యాంగ పరిస్థితులను గురించి వాస్తవజ్ఞానం కలవాళ్లెవ్వరూ గానీ ఈ బ్రిటిషుపత్రిక ప్రకటించిన సంతృప్తితో ఏకీభవించలేరు. సంస్థానాల రాజ్యాంగస్వరూపం మారనంతవరకూ, రాజప్రతినిధి ప్రవేశపెట్టజూచిన సంస్కరణ ఎంతటి నిరుపయోగమో ఇదివరకు మేము వివరించే వున్నాం. భారతదేశంయొక్క భవిష్యత్సంస్థానాలకు ఇలాంటి సంస్కరణలే సూచనలయ్యేటట్యితే భారతభవిష్యత్తు ఎంతటి అంధకారబంధురమో వూహించుకోవచ్చు.

దక్షిణాఫ్రికా భారతీయులపైన యూనియన్ ప్రభుత్వం విధించిన నిషేధ శాసనంవల్లనూ, ఫెడరల్ కోర్టు తీర్పుకు సమాధానంగా రాజప్రతినిధి అమలుజరిపిన ఆర్డినెన్సు ద్వారానూ, సామ్రాజ్యంలో వుండే తక్కిన ప్రభుత్వాల విషయంలో భారత ప్రభుత్వంయొక్క అసమర్థతా, భారతప్రజలకు సంబంధించినంతవరకు భారత ప్రభుత్వంయొక్క నిరంకుశతా, రెండునూ నగ్నస్వరూపంతో ప్రత్యక్షమైనవి. ఒకవైపున ప్రభుత్వంయొక్క అస్వతంత్రతకూ, వేరొకవైపున బాధ్యతారహితమైన సర్వస్వతంత్రతకూ ఇంతకంటె నిదర్శన మేం కావాలి?

ప్రస్తుత స్థితిలో రాజప్రతినిధి కార్యవర్గం యావత్తూ భారతీయులపరమైనా వొలకబొయ్యే మహద్భాగ్య మేమీ వుండదనే మా అభిప్రాయం. కాని, చివరకు ఆ మాత్రపు సంస్కరణకైనా బ్రిటిషు ప్రభుత్వం సంసిద్ధంగా లేదు. ప్రధానమైన దేశీయాంగ, ఆర్థిక, రవాణాశాఖలు ఎప్పటిలాగానే ఐరోపియనుల చేతుల్లోనే వున్నవి. మూలవిరాటులవలె ఆ ముగ్గురూ కదిలేవారు గారు. ఎటు వచ్చీ మిగిలిన చిల్లరదేవతల విషయంలోనే గదా 'టైమ్సు' పత్రిక కింతటి మహోత్సాహం!

పార్టినిక్ పైమిత్రసేనలు వెబ్బతీయును

పిపీ రేడియో వార్త

లండన్, మే 2:—

మార్టినిక్ పై మిత్రసేనలు తప్పక దెబ్బతీయునని ఎంచవచ్చునని పిపీ రేడియో యీ వాళ్ళ చెప్పెను.

ఫ్రెంచియుద్ధనావలు నిరాయుధులై మొన్నప్పుడు కొన్ని ముఖ్యమైన సామగ్రికూడా అక్కడినుండి పంపివేయబడియున్నందున మార్టినిక్ పట్టుకొనే కార్యం మిత్రసేనలకు అంతకష్టముగా నుండదు.

ఫ్రాన్సు రాజకీయ సమస్యలు పరిష్కారం

యుద్ధానంతరం జరుపవచ్చునని డిగాల్‌కు జిరో సూచన

లండను, మే 2:—

డిగాల్ సేనాని యిటీవల వ్రాసిన లేఖకు జిరోసేనాని వ్రాసిన ప్రత్యుత్తరం లండనులో నిన్నరాత్రి అందినది. కేంద్రాధికారం ఎవరిచేతులలో ఏ రీతి నుండాలనే విషయముగూర్చి డిగాల్ సేనాని చేసిన సూచనలతో జిరోసేనాని ఏకీభవించనట్లు నమ్మబడుచున్నది. కేంద్రప్రభుత్వాధికారానికి సంబంధించు రాజకీయసమస్య సావధానముగా ఆలోచించవచ్చునని యు, ప్రస్తుతం సైనిక విషయాలలోను యితరదేశాలతో రాయబార వ్యవహారాలలోను ఐకమత్యంకలిగి పనిచేయడం ముఖ్యంగా జరుగవలసిన కార్యమంటూ జిరోసేనాని అభిప్రాయమైయున్నది.

సమావేశము జరుగవలసిన ప్రదేశం

అల్జియర్సుకంటె ప్రశాంతంగా నుండు ఏదైనా వేరే స్థలమున తన్ను వెంటనే కలుసుకోవాలని జిరోసేనాని డిగాల్ సేనానిని యిపుడు ఆహ్వానించియున్నాడు. అన్ని విషయాలు మాట్లాడటానికి తాను జిరోసేనానిని వెంటనే కలిసికొనుటకు సర్వసిద్ధమేయనియు కాని ఆ సమావేశం అల్జియర్సులో జరిగినచో బాగుండుననియు, డిగాల్ సేనాని చెలిపెను. అక్కడ యితరముఖ్యులతో కూడా మాట్లాడుటకు తనకు అవకాశముండగలదని డిగాల్ సేనాని సూచించెను.

జర్మనీతో యుద్ధం 1944 సం॥ లో అంతం కావచ్చును

అల్జియర్సు, మే 2:—

ఫ్రెంచి కార్మికులకు జిరోసేనాని యీవాళ ఉపన్యసిస్తూ యీ సెలలో ట్యూనీసియానుండి శత్రువు తరిమివేయబడుననియు, అట్టి కార్యమే మరింత త్వరయుద్ధానికి ప్రారంభకావచ్చుననియు 1944 సం॥ లో జర్మనీతో యుద్ధం సమాప్తికాగలదనియే తన విశ్వాసమనియు చెప్పిరి. యుద్ధానంతరం ఫ్రాన్సులో పెట్టబడిదార్ల ప్రాబల్యం యుండదనియు, సామాన్యప్రజల స్థితి బాగుగానుండుటకు సంస్కరణలు జరుగగలవనియు నుడివిరి. ఫ్రాన్సు విముక్తికి జర్మనీలో జైదీలైయున్న ఫ్రెంచి దేశీయుల విముక్తికి అందరు పాటుపడాలని జిరోసేనాని కోరెను.

మేదినోత్సవ సందేశాలు

ఫ్రెంచి కార్మికులకు మార్షలు పెటాగారి ఉద్బోధ

లండను, మే 1:—

మార్షలు పెటాగారు ఫ్రెంచి కార్మికుల కొసంగిన ప్రసంగమును విశ్లేషిడియో యీ వాళ్ళ బ్రాడ్కాస్టు చేసెను.

మార్షలు పెటాగారిట్లు చెప్పిరి. 30 నెలలపాటు అనేక కష్టాలకు పాలైన మీరు కొంతధైర్యము గోల్పోయి యుండవచ్చును. మీ దుఃఖము నాకు తెలియును. కాని నాకష్టస్థితి మీరు తెలిసికోవలసియున్నది. యుద్ధవిరామంవల్ల ఏర్పడినస్థితి పోలేదు.

పెచ్చుపెరిగిన ఆహారపదార్థముల ధరలను తగ్గించుటకును, అక్రమలాభాపేక్షతో జరిగే రహస్య వ్యాపారాన్ని అణచుటకును ప్రభుత్వం శ్రమపడుచున్నది. మన కష్టాలవల్ల మనకు ఫ్రాన్సు పునరుద్ధరణ కార్యం సాధనాయనే విషయమై అనుమానం కలుగకచ్చును. కాని పునరుద్ధరణకార్యం ప్రారంభమైనదనియే నేను చెప్పగలను. ఫ్రెంచివారి మనఃపూర్వక సహకారంలేనిది ఫ్రాన్సు ఆత్మరక్షణకార్యం జరుగనేరదు. పగ సాధించుకొను నిమిత్తంజరిగే విప్లవాలు ప్రజలకు యింతవరకు యే ప్రయోజనము చేకూర్చలేదు. విరోధభావం ప్రజాసామాన్యంయొక్క మేలును నశింపజేసి నిర్దోషుల ప్రాణం దీయునేగాని దానివల్ల ఫలమేమీ లేదు. ఫ్రాన్సుకు మనము అనుకొన్నదానికంటె త్వరలో మంచిరోజులు రాగలవని నాకు విశ్వాసంకలదు.

లవాలు ప్రసంగం

లండన్, మే 3:—

విషీలో యం లవాలుగారి వాళ్ళ ఫ్రెంచి విదేశీయ పత్రికా ప్రతినిధులకు ఉపన్యసిస్తూ యీ క్రింది రీతిని చెప్పారని విషీ రేడియో దెలుపుచున్నది. కార్మికులను సప్లయి చేస్తూ యూరోపు రక్షణకు ఫ్రాన్సు సహాయ్యపడుచున్నది. సాధ్యమైనంత ఎక్కువగా కార్మికులను యీ కార్యమునకు పంపుట ఫ్రాన్సుయొక్క మేలునకేయగును. ఫ్రాన్సు పరాజయమొందిన దేశముగానుండక యూరోపులో గల దేశాల సమష్టి భాగ్యోదయమును చేకూర్చుటకు తోడ్పడాలని లవాలుగారు చెప్పిరి.

స్వీడెను తాటస్థ్యానికి ఉపద్రవం ఏర్పడునా

ప్రజలు శాంతంగా నుండాలని ప్రధాని విజ్ఞప్తి

స్టాక్‌హోం, మే 1:—

స్వీడెను ప్రధాని యం. హాన్సన్‌గారి వాళ్ళ మాట్లాడుతూ యుద్ధం బహుశా త్వరలో ముగియుననే భావం కొందరికి ఉన్నదనిన్నీ, అట్టిభావం సహేతుకమో కాదో చెప్పలేమనిన్నీ చెప్పిరి.

ఇటీవల కొన్ని సంఘటనలు స్వీడెను ప్రజల మనస్సును విశేషముగా కలవరపరచియున్నవి. ఏదేని ఉపద్రవం కలుగునాయని భయపడుచున్నారు. ప్రజలు శాంతంగా నుండాలనియే నాసలహా. మనదేశమును యుద్ధంలో దింపే ఉద్దేశ్యమును ఎవరూ దెలిసియుండరేగు. కాని అట్టి అవసరమే వచ్చేయెడల స్వీడెన్ రక్షణలు ఆకార్యమునకు తగియున్నవి.

మిత్రమండలివారికి అమెరికా సహాయము

అరువు కవులు అధికారి నెల్సెనస్‌గారి ప్రకటన

వాషింగ్టను, మే 1:—

అరువు, కవులు బిల్లునుసరించి మిత్రమండలివారికి అమెరికావారును, అమెరికాకు ఇతర మిత్రమండలి దేశములును చేసిన సహాయమును వివరించుచు అరువుకవులు అధికారి నెల్సెనస్‌గారిట్లు చెప్పిరి:—

ఇతర రంగములకంటె సోవియటు యూనియనుకు అరువు, కవులు బిల్లుక్రింద యెక్కువ విమానములు పంపితిమి. ఇంతవరకు అమెరికావారు 1031 కోట్ల 90 లక్షల డాలరుల విలువకల సరుకును మిత్రమండలివారి కందజేసిరి. ఇందు కుతిరుగుగా మిత్రమండలివారు చేయుచున్న సహాయము గూడా అధికమే. మనము పంపిన సరుకులలో 100 కి 55 వంతులు మందు గుండు సామగ్రి 27 వంతులు పారిశ్రామిక సప్లయిలు 15 వంతులు ఆహారము 8 వంతులు వ్యవసాయము వల్ల ఉత్పత్తియగు యితర పదార్థములునై యున్నవి.

1941 సం॥ లో 2/3 వంతులు బ్రిటనుకును, కొద్ది మొత్తములు మాత్రము రష్యాకు దూరప్రాచ్యమునకు వెళ్లెను. గత 3 మాసములలో బ్రిటనుకు 100 కి 88 వంతులు పోయియటుకు 31 వంతులు, ఆఫ్రికా, మధ్యప్రాచ్యమునకు 16 వంతులు, దూరప్రాచ్యము, ఇండియాలకు 14 వంతులు, ఇతర ప్రాంతములకు 1 వంతు వెళ్ళెను. మనము పంపిన ఆహారపదార్థములలో 100 కి 90 వంతులు పోయియటు సేనకు బ్రిటిషు కార్మికులకు పంపబడెను. ఉత్తర ఆఫ్రికాకుగూడ కొంత ఆహారము పంపబడెను. రష్యాలో ఆహారకొరత యేర్పడుటచే, ఆదేశమునకు ఈ సంవత్సరముగూడ యెక్కువ ఆహారముపంప సంకల్పించుచున్నాము. బ్రిటనుకు గూడ ఆహారము పంపెదము.

బ్రిటనుగూడ మిత్రమండలి దేశములకు, రష్యాకు చాల సహాయము చేయుచున్నది. అనేక దేశములలోనున్న అమెరికా సైనికులకు ఆయుధములు, ఆహారపదార్థములు, మాత్రమేగాక విమానాశ్రయములకు కావలసిన యేర్పాటులనుగూడ బ్రిటను చేయుచున్నది.

ఉత్తర హోనానులో పోరాటం

చంకింగు, మే 1:—

టాయిపోంగ్షాను పర్వతాలకద్ద తీవ్రపోరాటం జరుగుచున్నది. హోనాను పరగణా ఉత్తరభాగంలో ఆ పర్వతాలకు తూర్పుగా చైనావారి పట్టణముల మూడింటిమీద జపానువారు తీవ్రంగా దండెత్తిరి. చైనావారు నేలలో మాటుపెట్టిన మందుగనులలో జపాను సైనికులు తగుల్కొని ఎక్కువమంది నాశనమైరి. అటుపిమ్మట చైనాసైనికులు వారిపైబడి పోరాడిరి. 800 మంది జపానుసైనికులు నష్టమైరి.

హాస్యాస్పదమగు తగాదా

లండను, మే 1:—

సండే టైమ్సు అను పత్రిక ఇట్లు వ్రాసెను:—

10 వేల మంది పోలీసు ఆఫీసర్లను రష్యనులు సంహరించిరన్న విషయమై పోలెండు నేడు తగాదాచేయడం కేవలం హాస్యాస్పదం.

పోలెండులోని కొంతభాగాన్ని రష్యా ఇదివరలో ఆక్రమించెనను తగాదాకంటె ఇది పెద్దతగాదా గాదు. పోలెండుయొక్క ఎరాజ్యభాగము తనదే అని రష్యా తగాదాచేయుచున్నదో ఆ రాజ్యభాగము ఏదేదో నిర్ధారణచేయుట కూడా కష్టమే. అటువంటి సందేహాస్పదమైన రాజ్యభాగం విషయంలోకూడా పోలెండు తగాదాచేయకుండా వదలుకొనుట ఔదార్యముగా నుండగలదు. రష్యా పోలెండు యీ రెండు రాజ్యాలున్నూ కలసి మెలసి యిరుగుపొరుగు రాజ్యంగా ఉండడమే మంచిది.

జపాను జలాంతర్గాముల విజృంభణ

ఆస్ట్రేలియావద్ద జరిగెడి నౌకాపోరాటం

లండను, మే 1:—

యూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—పైరృతి పసిఫిక్కులో జపాను జలాంతర్గాముల విజృంభణ ఎక్కువగనున్నది విస్తారమైన ప్రాంతాలలో అవి విహరించుచున్నవి. అవిపనిచేయు ప్రాంతంలో తీవ్రంగ పనిచేయుచు మిత్రనావలను ముంచుచున్నవి. ఆస్ట్రేలియాకు సప్లయిలు వచ్చే సముద్రమార్గమును భేదించవలెనని జపానువారు ప్రయత్నించుచున్నారు.

ఆస్ట్రేలియా ఉత్తర ప్రాంతానికి సరకులు కావలెనంటే ఆస్ట్రేలియాలోని దక్షిణ ప్రాంతమునుండి కోస్తా వెంట చుట్టివచ్చెడి నావల మీదనే రావలెను. ఈ ఉత్తర ప్రాంతం పైరృతి పసిఫిక్కు యుద్ధరంగంలో చేరినదై యున్నది. ఈ కోస్తారవాణాలు కూడా జరుగకుండాజపాను జలాంతర్గాములు నిరోధించుచున్నవి.

ఏప్రిలు 14 తేదీని మాకార్థరుగారు నిజపరిస్థితులను కప్పిపుచ్చకుండా చెప్పిరి. పసిఫిక్కు సముద్ర పశ్చిమ ప్రాంతంలో ఆస్ట్రేలియాకు వచ్చెడి నావలయొక్క సముద్రమార్గములలో జపానువారికి సమృద్ధిగా జలవిమానాలు కలవు. లంకల మధ్యగా పోవు సముద్రమార్గములో సందులన్నియు జపానువారివశమందున్నవి.

ఆస్ట్రేలియాకు సైన్యంకావాలి విమానాలు కావాలి

బ్రిస్బేను, మే 2—

ఆస్ట్రేలియా యుద్ధశాఖామంత్రి ఫోర్డుగారిట్లు చెప్పిరి:—

ఆస్ట్రేలియాకు ఇతర రాజ్యాలతో సముద్రమార్గ సంబంధం లేకుండా చేయుటకు జపాను జలాంతర్గాములు అసముద్ర ప్రాంతాలలో విజృంభించుచున్నవి. అందుకు ప్రతికూలంగా చేయవలసిన ప్రతిక్రియలన్నింటిని ఆస్ట్రేలియా చేయుచున్నది. ఆస్ట్రేలియాకు మిత్రరాజ్యాల నుండి సైన్యమున్నూ, విమానాలున్నూ సప్లయి కావాలి.

అలస్కా దండయాత్ర సులభసాధ్యం కాదు

సాన్‌ఫ్రాన్సిస్కో, మే 2:—

జపానీయులు అలస్కాను జయప్రదముగా దండయాత్ర చేయుట సులభమైనపని కాదని ఫాదర్ బర్నార్డు హాబార్డుగారు చెప్పిరి. ఇండీసులో గల ధన సంపత్తిని జపానీయులు ఆశింతురు అక్కడ రవాణాసౌకర్యాలుకలవు. అమెరికా ఆజ్ఞాపించిన వెంటనే అల్యూషియనులందరి జపానీయులను అమెరికను సేనలు తరిమివేయగలవని వారు చెప్పిరి.

నాజీలు రోథ్సుదీవిని ఆక్రమించారు

ఇస్తాన్బుల్, మే 2:—

నాజీసేనలు డోడెకనీస్‌లో రోథ్సు దీవిని తమ అధికారంక్రింద తీసికొని అక్కడ సైన్యమును యుద్ధసామగ్రిని దింపారని యిక్కడ వార్త తెలిసినది.

బొంబాయిలో రేషనింగు

మే 1 నుండి ప్రారంభమైనది

బొంబాయి, మే 2:—

ఆహారధాన్యముల రేషనింగు బొంబాయిలో నేడు ప్రారంభమయ్యెను. నిర్ణీతమైన బియ్యమును, గోధుమలను తెచ్చుకొనుటకు గృహస్థులు దుకాణములకు వెళ్లిరి. ప్రతి కుటుంబమునకు ఒకవారమునకు సరిపోవు ఆహారపదార్థము లాసంగబడెను. వారములో యేరోజైనను వెళ్లి తెచ్చుకొనుటకు వీలైనట్లుగా రేషను కార్డు లిచ్చుటచే, సేకరుకాణములవద్ద జనసమ్మర్దము యెక్కువగా లేకుండెను. సివిల్ సప్లయి డిపార్టుమెంటు అధికారులు అమ్మకమునకై చేయబడిన యేర్పాటులను తనిఖీ చేయుచుండిరి.

భోపాలులో రేషనింగు

భోపాలు, మే 2:—

భోపాలు నగరములో ఆహారపదార్థముల రేషనింగు స్కీము నేడు అమలులోనికి వచ్చెను. ఒకలక్ష ప్రజలకు సంస్థాన సివిల్ డిఫెన్సు డిపార్టుమెంటుయొక్క ఆహారశాఖవారు 20 వేల కార్డులు నిచ్చిరి.

బరద్వాను మునిసిపలు సంఘము రద్దు

బరద్వాన్, మే 2:—

ఇప్పుడు బరద్వానులో మునిసిపలుసంఘ సభ్యులుగా వున్నవారు 1943 వ సంవత్సరానికి బడ్జెటును ఆమోదించలేదు. పరిగ్రహించలేదు. అదో మనము పాడెడు బిల్లుల, పారదుడు మొదలగు కాగితముల పరిపాలన వల్ల మునిసిపలుసంఘంవారు పరిపాలన భగ్నమవలెను. ఈ కారణముల రెండు పక్షములను వారుపరచెను. యిప్పుడున్న సంఘాలన్నీ పడ్డి పవరలను చేయవలసియుండినదో అట మారు ప్రెసిడెంటు ఉత్తరువులను అమలు చేయుచుండెను. ఉమ్మడి ఎలక్ట్రిక్ ఉత్తరువు ప్రకారము రోజులో ఇరువురు సభ్యులను అర్హులు చేసి చేయబడెను. ఈరోజు మిశ్రమైన కారణాలు రూ. 3/-, గాజులు జత రూ. 3/-, ఉంగరా [illegible]

స్థానికవార్తలు

ఉద్యోగనియామకాలు

మదరాసు, మే 3:—

ఎ. ఆంథోని ఫైనాన్సుశాఖ ఆఫీషియేటింగ్ అసిస్టెంటు సెక్రటరీకి రెండుమాసాలు సెలవు ఇవ్వబడింది. శ్రీ కె. రాముని నాయర్ వారిస్థానే వ్యవహరిస్తారు.

ఐ. డి. ఎస్. సాహితి న్నెల్లిడివిజను అసిస్టెంటు కలెక్టరు శ్రీ ఆర్. సి. జోషి స్థానే తిండివనంకు వేయబడిరి.

శ్రీ ఆర్. సి. జోషిగారు ఒంగోలుకు డి. డి. శాతిగారిస్థానే నియమించబడిరి. శాతిగారు కుంభకోణానికు వేయబడిరి.

శ్రీ ఎ. ఎస్. నాయక్, అసిస్టెంటు కలెక్టరు (అనంతపురం) ట్రెయినింగ్ అవటంతోనే పెనుగొండకు వేయబడిరి.

జె. ఎం. ఫ్రెడరిక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనియరు జాక్సన్‌గారు బెజవాడ సర్కిలుకు వెళ్లుచున్నందున సూపరింటెండింగ్ ఇంజనియరుగ వ్యవహరిస్తారు.

ఇద్దరులేడీ పైపిస్టులు

మద్రాసు సెక్రటేరియట్ పబ్లికు డిపార్టుమెంటులో ప్రథమదఫా ఇద్దరులేడీ పైపిస్టులను నియమించారు. అందు ఒకామెసిరియన్ క్రిస్టియన్, రెండవామె బ్రాహ్మణస్త్రీ.

రాకపోకలు

బొంబాయి బిషప్పు రైట్ రెవరెండు ఆర్. డి. ఆక్లాండుగారు నిన్నరాత్రి కోటగిరికి వెళ్లిరి.

ఇ. సి. ఉడ్ ఐ. సి. ఎస్. శ్రీ వి. ఎల్. ఎతిరాజ్, డబ్లూ. జడ్రెసన్, డబ్ల్యూ. హైచ్. సెల్‌గార్లు నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

శ్రీ ఎ. ఎల్. సుందరరావుగారికి "డి. ఎస్. సి." బిరుదము

శ్రీ ఎ. ఎల్. సుందరరావు ఎం. ఎస్. సి. ఆనర్సుగారికి ఉదజనికాంతి పృథక్కరణమును గూర్చియు, రసాయనికద్రవ్య పరిశోధనలను గూర్చియు వ్యాసమువ్రాసినందుకు "డాక్టర్ ఆఫ్ సైన్సు" (డి. ఎస్. సి.) అను బిరుదమును ఆంధ్ర విశ్వవిద్యాలయమువారొసంగిరని రిజిస్ట్రారు వ్రాస్తున్నారు.

చెన్నపురి ఆంధ్రమహాసభ

మంగళవారం నాల్గవతేదీన పై సభలో శ్రీ ఎం. చంద్రశేఖరం (నెల్లూరు) గారు "ఆంధ్ర జనని" అనే తన పుస్తకం నుంచి కొన్నిభాగాలు చదివి వినిపిస్తారు.

బెజవాడ పురపాలక సంఘ అధ్యక్షత

డా॥ గోవిందరాజులుగారి ఎన్నిక

బెజవాడ, మే 1,—

ఈరోజు సాయంత్రం 5 గంటలకు బెజవాడ మునిసిపల్ కౌన్సిలుకి నియమింపబడిన మొబన్లు బెజవాడ సబుకలెక్టరుగారి అధ్యక్షత క్రింద సమావేశమై రాజభక్తిప్రమాణముల నైకొనిరి. రావుసాహెబు డాక్టరు గోవిందరాజులునాయుడుగారిని వైస్ఛైర్మనుగా ముద్దా నారాయణశర్మగారు ప్రపోజు చేసిరి. సి. యస్. రామస్వామయ్యంగారు సపోర్టు చేసిరి. వీరు ఏకగ్రీవముగ ఎన్నుకొనబడిరి.

చేర్మనుగారు తాము ప్రజలట్రస్టీలమనియు ఈ బాధ్యతను నెరవేర్చుటకు వుద్యోగులు కౌన్సిలర్లు అందరు తగిన సహాయము చేయవలెనని కోరిరి.

ఈ సభయందు గుమ్మడిదల వెంకటసుబ్బారావుగారు పెద్దబ్రోలు సూర్యనారాయణరావుగారు మునిసిపల్ కమీషనరు మొదలగువారు డాక్టరుగారిని అభినందించుచూ మాట్లాడిరి.

ఇంజంక్షను దావా

ఈ రోజున ఈ ఎన్నికజరుగరాదని అబ్దుల్ సత్తార్ అనువారు తాను మునిసిపల్ కౌన్సిలరుగా నియమింపబడెననియు, ఇప్పుడు తన పేరులేదని మునిసిపల్ వుద్యోగులు చెపుతున్నారు గాన తన్ను మునిసిపల్ కౌన్సిలరుగా డిక్లేరుచేయుచూ అంతవరకు ఎన్నికలు జరుగకుండా ఇంజంక్షన్ ఇప్పించమని దావా వేసిరి. వాది తరపున దోర్బల శేషాద్రిశాస్త్రిగారు, ప్రతివాదుల తరపున సి. రాజగోపాలాచారిగారు వకీళ్లుగా పనిచేసిరి. ఇంజక్షను పిటిషను ఈరోజున కొట్టివేయబడిన తరువాత ఎన్నికలు జరిగెను.

(స్వ. వి.)

రూ 1000/- లు

గణించుకొనండి

అమెరికన్ న్యూ గోల్డువారి సరికొత్త డిజైను, అందమైన ఆభరణాలు, వెలిపోనివి జత రూ. 3/-, గాజులు జత రూ. 3/-, ఉంగరా [illegible]

కృష్ణాజిల్లా రైతుమహాసభ

కిసాను వాలంటీరులకు జాతీయ యువజనసంఘం సభ్యులకు ఘర్షణ

(మకొం) పాములపాడు, ఏప్రిలు 31:—

7 వ కృష్ణాజిల్లా రైతుమహాసభలు ఈ దినము ఉదయమునుండి పాములపాడు గ్రామమువద్ద దోసపాడు, పాములపాడు గ్రామముల మధ్యనున్న మాగాని పొలములో పెద్ద పందిరిలో జరిగెను. పెక్కుమంది జిల్లానుండి గ్రామములనుండి వాలంటీరులు వచ్చిరి. పెండాలు ముఖద్వారమునకు "కయ్యూరు కాన్ఫరెన్సు ద్వారము" అని నామకరణముచేసిరి. సుమారు వెయ్యిమంది ప్రతినిధులు జిల్లాలోని అన్ని తాలూకాలనుండి వచ్చిరి.

పతాకోత్సవం

ఉదయమందు రైతు పతాకోత్సవము పుచ్చలపల్లి సుందరయ్యగారు జరిపిరి. పతాక ప్రాముఖ్యతను గూర్చి సుందరయ్యగారు ఉపన్యసించిరి.

ఘర్షణ

"ప్రజారక్షణదళము" కిసాను వాలంటీరులు ప్ర. ర. ద.అను అక్షరములు గల గుడ్డ పీలికలను భుజముల కంటించుకొని యెర్రజండాలు పుచ్చుకొని పతాకోత్సవమునందు పాల్గొనిరి

పాములపాడు శివారు గ్రామమైన దోసపాడునందు కిసాను వలంటీరులు నగర సంకీర్తనలు చేయుచుండగా జాతీయ యువజనసంఘమువారు సుమారు రెండువందలమంది నల్లజండాల ఊరేగింపు తీసికొనివచ్చి "సహజానందస్వామి జిల్లా" అనే కేకలు, యింకా సామ్యవాద వ్యతిరేక నినదములను చేసిరి.

కిసాను వాలంటీరులకు నల్లజండాల ప్రదర్శకులకు ఘర్షణజరిగి కర్రలెగిరెను. ఉభయకక్షులలో 4 మందికి దెబ్బలు తగిలెను. ఆంధ్ర కమ్యూనిష్టు పార్టీ ప్రధాన కార్యదర్శియైన చంద్ర రాజేశ్వరరావుగారికి కూడా దెబ్బలుతగిలెను. పోలీసువారు కూడా వచ్చిరి. కొంతసేపైనతరువాత నల్లజెండాలవారు వెళ్లిపోయిరి.

సభాప్రారంభం

మధ్యాహ్నము 2 గంటలకు పరిసర గ్రామములనుండి చాలమంది స్త్రీలు మండు వేసంగి పెండయైనను సరకుగొనక సభకు వచ్చిరి. ప్రేక్షకుల సౌకర్యార్థము దూరశ్రవణ యంత్రములను పందిరి మారుమూలలకమర్చి ఉపన్యాసములు వినబడునట్లు యేర్పాటు చేయబడెను. పందిరి అంతయు యెర్రజండాలతో నలంకరించిరి. విద్యుద్దీపములు కూడా నమర్చిరి. ముప్పురు స్త్రీలు భాసిస్టువ్యతిరేకగీతం పాడిరి.

స్వాగతోపన్యాసము

ఆహ్వాన సంఘాధ్యక్షుడు సూర్యనేని వెంకటశేషయ్యగారు ప్రతినిధులను నాహ్వానించుచూ రైతుసంఘాలు దేశ సౌభాగ్యమునకు చాల ముఖ్యమనియూ ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో ప్రజాప్రభుత్వము లేకపోవుట కాంగ్రెసు నాయకులందరూ సైళ్లయందుండుట దేశదురదృష్టమనియూ, రైతులందరూ జపాను దురాక్రమణను యెదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

సభను సహజానంద సరస్వతిగారు తమ ప్రారంభోపన్యాసము నిచ్చిరి.

అధ్యక్షులైన కడియాల గోపాలరావుగారు తమ ఉపన్యాసమును చదివిరి.

(ప్రత్యేకవిలేఖరి)

విశాఖపట్నంలో చౌకఆహార డిపోలపై ప్రచారము

విశాఖపట్నం, ఏప్రిలు 28:—

పీడజనుల కెల్లరకు అందుబాటులో నుండులాగున యీ పట్నంలో ప్రతీ పేటలోను చౌక ఆహారడిపోలను తెరపించుట అత్యవసరమని కోరుచు భారత కమ్యూనిస్టుపార్టీ విశాఖపట్టణకమిటీ యాజమాన్యమున సుమారు 10 రోజులనుండి రాత్రులందు బహిరంగసభలు జరుపబడుచున్నవి. జనసామాన్యము మిక్కిలి ఉత్సాహంతో సభలలో పాల్గొనుచున్నది.

జిల్లాకలక్టరుగారికి ప్రజలతరపున కొద్ది రోజులలో ఈ కమిటీవారిచే మహాజర్లుపంపుటకు ఏర్పాటులు చేయబడుచున్నవి.

(స్వ. వి.)

పంచాయతిబోర్డు అధ్యక్షునికి శిక్ష

తెనాలి, ఏప్రిల్ 30:—

తెనాలితాలూకా కనకవరం పంచాయతీబోర్డు అధ్యక్షులు తోట వెంకట సుబ్బయ్య అనువారు పదవ బోర్డు తాలూకు సూపరింటెండెంటువారిని తెనాలి తాలూకా పోలీసువారిచే జెట్టబడిన కేసులో స్పెషల్ మేజిస్ట్రీటుగారు తెనాలి మజాయిషీలో విచారించి పదిరూ తోట వెంకట సుబ్బయ్యగారికి 6 మాసముల కఠినకారాగృహ శిక్షనిచ్చి తీర్పు ఇచ్చిరి. (స్వ. వి.)

హైదరాబాదు ఆంధ్రుల సమస్య

బళ్లారి సభలో శ్రీ కేశవరావుగారి ప్రసంగం

బళ్లారి, ఏప్రిల్ 30:—

నిన్న సాయంత్రం స్థానిక హిందూ మహాసభవారి యాజమాన్యమున అగడి సత్రములో జరిగిన సభలో నపన్యసించుచూ, బెజవాడనుండి వచ్చిన, శ్రీ పట్రంగి కేశవరావుగారు, (ఆంధ్రరాష్ట్ర హిందూ మహాసభాధ్యక్షులు) హిందువులందరూ ఐకమత్యముతో వర్తించవలెనని ఉద్బోధించి. గుడుదూరు తిమ్మప్పగారు, ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులు, అధ్యక్షత వహించిరి.

కేశవరావుగారు మాట్లాడుచూ, నిజాము ఆంధ్రులను బ్రిటిషు ఆంధ్రులలో కలపుకొనుటకు ఆందోళన జరుపవలెననిరి.

అధ్యక్షులు తమ భిన్నాభిప్రాయమును తెలుపుచూ, నైజాము రాజ్యములో వృత్తిపన్ను మున్నగు పన్నులు లేకపోవుటచేత ప్రజలు ఇక్కడికంటె సుఖజీవనము చేయుచున్నారనియూ, రాజకీయములోపములున్నవిడల, అవి స్వరాజ్యము ప్రాప్తించిన పిదప సవరించుకొనగలనియూ, అభిప్రాయం తెలిపిరి.

శ్రీ. హనుమంతరావుగారి వందనార్పణతో సభముగిసెను (స్వ వి)

విశాఖపట్నంలో పొగాకువర్తకుల సంఘస్థాపన

విశాఖపట్నము, ఏప్రిల్ 29:—

స్థానిక పొగాకువర్తకులు పెక్కుమంది నిన్న సాయంకాలము శ్రీ బుద్ధిరాజు శ్రీశైల మల్లిఖార్జునరావుగారి అధ్యక్షతను శ్రీ జగన్నాథస్వామివారి ఆలయములో సమావేశమైరి.

ప్రథమమున సభాధ్యక్షులు సంఘ ఆవశ్యకతను గూర్చి ప్రసంగించిరి. పిమ్మట "విశాఖపట్నము పొగాకు వర్తకుల సంఘము" అను పేరుతో ఒక సంఘమును స్థాపించిరి. ఈ సంఘమునకు యీ క్రింది సభ్యులు ఏకగ్రీవముగా కార్యవర్గముగా ఎన్నుకొనబడిరి:—

1. అధ్యక్షుడు: సిద్ధవాతి కోటయ్య 2. ప్రధాన కార్యదర్శి: పోగాచిట్టి రామయ్య 3 సంయుక్త కార్యదర్శి: మాడెం వీరాస్వామి, 4 కోశాధికారి: కోడి సన్యాసిగార్లు

కార్యనిర్వాహక వర్గసభ్యులు: 1. దొడ్డి రమణయ్య 2. సిద్ధనాతిరాములు 3. పల్లికిలి పోలిపిల్లి 4. కాపువెంకటరమణయ్య 5 ఆకుల సూర్యనారాయణ 6. నీలి అప్పలస్వామి 7. కొప్పలితాతాలుగారు.

ఈ పొగాకు వర్తక సంఘమునకు లీగల్ అడ్వైజరుగా శ్రీ బుద్ధిరాజు శ్రీశైల మల్లికార్జునరావు బి. ఎ. బి. యల్. గారిని ఎన్నుకొనుచు తీర్మానించిరి.

తర్వాత ఈ వర్తకులయొక్క కష్టాలు నష్టముల గూర్చినీ, ప్రభుత్వమువారు చెల్లించవలసిన కోరికలగురించినీ కొన్ని తీర్మానములు గావించుటతో సభముగింపబడెను.

(స్వ. వి.)

బనగానపల్లెలో పశువులకు వ్యాధి

నంద్యాల, ఏప్రిల్ 28.—

బనగానిపల్లె సంస్థానమునందలి సంజామల గ్రామమునందును, ఆ చుట్టుపటనూ పశువులకు ముసరరోగము తీవ్రముగా వ్యాపించి యున్నదనియూ, బక్క సంజామల గ్రామమునందే 100 పశువులకు పైగా మరణించెననియు చెప్పబడుచున్నది. సంస్థానాధికారులు వుచిత పశువైద్య సౌకర్యములు త్వరలో గావించ కోరబడుచున్నది.

గత రెండుసంవత్సరముల నుండియు సంస్థానమున దాదాపు అంటలను పైర్లు వర్షాభావముచే పూర్తిగా నశించినవి. భూమిశిస్తు రెమిషనును ప్రజలు కోరుచున్నారు.

(స్వ. వి)

నంద్యాలలో మశూచికము

నంద్యాల, ఏప్రిలు 28:—

ఈ పురమున యీ నెల 9 వ తేదీనుండియు మశూచికము వ్యాపించియున్నది ఆ వ్యాధిని నిరోధింప మునిసిపల్ కమీషనరుగారును, యితర అధికారులును రక్షణ కోసముచున్నారు. యిప్పటివరకు సుమారు 3,500 లపైగా పౌరులకు టీకాలు వేయబడెను. (స్వ. వి.)

నరసారావుపేట ప్రజలు కంట్రోలు కోరుట

నరసారావుపేట, ఏప్రిలు 28:—

నిన్నటిదినం యేజంటు టాకీసునినూహాలు ఆవరణయందు స్థానిక న్యాయవాది శ్రీ నాపలి అనధాని బి. ఏ. ఎల్. ఎల్. బి. గారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. పెద్దుపుకలు లెగ్గించుట, కోపరేటివు స్టోర్సులను యింకను కొన్నింటిని తెరపింపవలె నని, పంచదారవారు వైపక్షులకు కంట్రోలు పెట్టి చౌకధరలకు ప్రజలకు అమ్ముటకు చేయుచున్నందుకు శ్రీ బి. వెంకటేశ్వరరావు, యస్. సత్యనారాయణ, పి. జనార్దనరావు, యస్. ఖాసీంసాహెబుగార్లు మాట్లాడిన తరువాత అధ్యక్షులు అంగీకారవ్యాపారంతో సభ ముగింపబడెను. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

పత్తికొండ

ఏప్రిలు 28:—పత్తికొండ అగ్రికల్చరల్ డిమాన్ స్ట్రేటర్ యస్. లక్ష్మీనారాయణ పంతులుగారిని పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరికి మార్చుచేసిరి. 21 తేదీన టీపార్టీ బాలకృష్ణ నాటకమండలివారొసగిరి. స్వ వి.

మాడుగుల

మే 1:— ఇచ్చట "యువజనసంఘ మహాకార్యాలయము ఫారెస్టు సబ్ డివిజనల్ ఆఫీసరుగారైన జె. ఎ. పి డిక్రూజ్ గారు తెరచిరి. పురప్రముఖులైన పుట్టా అమరయ్య చెట్టిగారు పురస్కరించిరి. (స్వ. వి.)

తెనాలి

మే 1:—తెనాలిలో పాతకన్యకా పరమేశ్వరి సత్రం తాలూకుస్థలంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిగ్రంథాలయం వసతిగృహ నిర్మాణమును గావించుటకు శ్రీ త్రిపురమల్లు వెంకటనారాయణ శ్రేష్ఠిదంపతులు శంకుస్థాపన గావించిరి. పురవైశ్య ప్రముఖులందరు వచ్చిరి. భవన నిర్మాణమునకై విరాళముల నొసంగిరి. (స్వ. వి.)

భీమవరం

భీమవరం, ఏప్రిల్ 27:—

భీమవరం తాలూకా వీరవాసరం గ్రామములోహుడ సహకార పద్ధతులమీద ప్రొవిజనల్ స్టోరు స్థాపించుటకు నిన్నటి దినమున అచట పెద్ద బహిరంగసభ జరుపబడినది. షేరుధనము నిమిత్తం 1100 రూపాయిలు ప్రోగుపడినవి. (స్వ. వి)

బళ్లారి

ఏప్రిల్ 28:—పట్నకోటి గోవిందప్ప శెట్టిగారికి 14 ఓట్లు వచ్చినందున, మొదటి వార్డునకు వీరు బళ్లారి పురపాలకసంఘమునకు సభ్యులుగా ఎన్నుకొనబడినట్లు, నిన్న ఎలక్షను ఆఫీసరుగారు ప్రకటించిరి. వీరి ప్రత్యర్థియగు కె. పి. కాటెప్పరావుగారికి 7 ఓట్లు వచ్చెను. (స్వ. వి.)

రాజమండ్రి

ఏప్రిలు 27:—శ్రీ రామకల్యాణ మహోత్సవమున శ్రీ తిమ్మర్తి సీతారామశ్రేష్ఠిగారి ఆధిపత్యమున బట్టలవర్తక సంఘమువారి ఆదరమున శ్రీ వేదాంతం జగన్నాథశర్మగారు భరతనాట్య ప్రదర్శనము జరిపిరి. నిన్నటిరోజున సుమారు 3000 మంది విందులకు అన్నదానము జరుపబడెను.

(బ. వి.)

నంద్యాల

ఏప్రిలు 28:—యిచటి జిల్లా మునసబు కోర్టు ఎండకాలము సెలవులకుగాను గత బుధవారంనుండియు మూయబడెను. జూన్ 7 వ తేదీన తెరువబడును.

యిచటి టవునుస్టేషనునందు సబ్ యిన్స్పెక్టరుగా యుండిన శ్రీ యస్. రామచంద్రన్ గారు, బండి ఆత్మకూరు పోలీసుస్టేషనుకు నియమింపబడి చార్జీతీసుకొనిరి.

పొగ్యాం పోలీసుస్టేషనునందుండిన శ్రీ యం. లక్ష్మయ్యగారు యిచట తాలూకా పోలీసుస్టేషనుకు బదలీచేయబడి చార్జీ తీసుకొనిరి. (స్వ. వి.)

గోపవరం

నంద్యాల, ఏప్రిలు 28:—

ఈ తాలూకాయందలి గోపవరం గ్రామమున డాక్టరు కైప సుబ్రహ్మణ్య శర్మగారి అధ్యక్షతను రైతుల బహిరంగసభ యొకటి జరుపబడి, ఆ గ్రామ చెరువుకు నీటి ఆధారమగు పాలేరుకాల్వ బూడిపోయి యుండుటచే, పాలేరు నదికి ఒక కత్వాకట్టించి, కాల్వను మరమ్మతుజేసి, నీటి పారుదల వసతుల గల్పింపవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచూ ఒక తీర్మానము గావించిరి. (స్వ. వి)

బరంపురం

ఏప్రిలు 28:—శ్రీ ఎన్. ఎస్. అరణాచలం (బ. బి. ఇ) జిల్లాకలక్టరుగారుతాము యీ ప్రాంతమునుండి బదలాయింపు కాబడ్డ సందర్భమున బరంపురం ఛాంబర్ ఆఫ్ కామర్సుసభ్యులు వారికి ఘనమగు టీపార్టీ యొసంగిరి ఛాయాపటము సయితము తీయించుకొనిరి.

మిసెస్ అరణాచలం (జిల్లాకలక్టరుగారి సతీమణి)గారి పేరుతో నిర్మితమైన జిమ్కానా షెడ్ నిన్నటిదినము బహిర్గత మొనరించబడెను. కలక్టరుగారు అధ్యక్షత వహించిరి. రావుబహదూర్ మండా అప్పారావుగారు రిపోర్టు చదివిరి. స్వ. వి.

కాకినాడ

ఏప్రిలు 26:—శ్రీ కే. అప్పారావుగారు ప్రెసిడెంటుగాను, శ్రీ కె. లక్ష్మణరావుగారు కార్యదర్శిగాను, శ్రీ బి. అప్పన్నగారు జాయింటు కార్యదర్శిగాను కాకినాడ మ్యూనిసిపల్ వర్కర్సు యూనియనుకు ఎన్నుకొనబడిరి.

మ్యూనిసిపలు వర్కర్సు కాన్ఫరన్సు నిన్నటిరోజున శ్రీ దీక్షితులుగారి యధ్యక్షతన క్రింద జరిగెను. శ్రీమతి వీరమ్మగారు ఎర్రజండా కెరటవేసిరి. కార్యదర్శి నివేదిక చదివెను. (స్వ. వి.)

విజయనగరం

ఏప్రిలు 27:—కొత్తగ్రహారం పరనుందిరయుయొక్క వర్ధంతి సందర్భమున శ్రీ సూరకుల రామదాసుపంతులు బి. ఏ, ఎల్. టి. గారి అధ్యక్షతను ఈ నెల 21 వ తేదీని సభ జరిగెను. డా॥ కె. ఆర్. సుబ్రహ్మణ్యం ఎమ్. ఏ. పి. హెచ్. డి. గారు ప్రస్తుత యుద్ధమునుగూర్చి మాటలాడిరి. శ్రీపసుమర్తి వీరభద్రస్వామిగారి అభివందనములతో సభ ముగిసెను. (స్వ. వి.)

నరసారావుపేట

ఏప్రిలు 28:— గుంటూరు వాస్తవ్యులు, వకీలు శ్రీ దామరాజు పుండరీకాక్షుడుగారిచే నూతనముగా ప్రపంచ యుద్ధమున వర్ణించుచూ వ్రాయబడిన రణభేరి అను నాటకమును నర్సారావుపేట డివిజనల్ యుద్ధకమిటీవారి అధ్వర్యమున స్థానికసినిమా హాలులో గుంటూరు జిల్లాకలక్టరు అబ్దుల్ అజీజ్ ఖాన్ సాహెబ్ గారి సమక్షమున గడచిన ఆదివారం రాత్రి గుంటూరు నాటకమండలివారు ప్రదర్శించిరి. టికెట్లు మూలమున వచ్చిన సొమ్ములో ఒక వెయ్యి రూపాయిలు శ్రీమద్రాసు గవర్నరుగారి యుద్ధనిధికిగాను శ్రీ కలక్టరుగారి ద్వారా సమర్పింపబడెను. (స్వ. వి.)

నరసాపూరు

ఏప్రిలు 29:— నిన్న సాయంకాలము గవర్నమెంటు గరల్సు మిడిల్ స్కూలులో శ్రీ పి. యమ్. నాయక్ బి. సి. యస్. అధ్యక్షతను, బాలికలకు బహుమతులొసంగు సందర్భమున సభ జరిగెను.

ప్రథమమున మిడిల్ స్కూలు బాలికలచే సంగీతము, కోలాటము, జిప్సీడ్యాన్సు మొదలైనవి ప్రదర్శింపబడెను. తరువాత హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి యమ్. యస్. లక్ష్మీబాయి ఎల్. టి. గారు గరల్సు మిడిల్ స్కూల్ యొక్క అభివృద్ధిని గురించి ఉపన్యసించిరి.

అనంతరమున అధ్యక్షులు శ్రీ పి. ఎం నాయక్ బి. సి. ఏస్. గారు విద్యార్థినులకు బహుమతులొసంగిరి. (స్వ. వి)

పిఠాపురము

ఏప్రిలు 30:—ఏప్రిలునెల 27 నుండి 29 వరకు, రాయలసీమ కో-ఆపరేటివు యిన్స్టిట్యూటు (అనంతపురము) వారిచే స్థానిక కో-ఆపరేటివు బ్యాంకునందు, పంచాయితీ దార్లకున్ను, మెంబర్లకున్ను సహకార శిక్షణ తరగతుల నేర్పరచియుండిరి.

యిన్స్టిట్యూటు ప్రిన్సిపాలుగారగు శ్రీ బాలయ్యశాస్త్రిగారును, తదితర అధికారులును సహకారసంఘముల ఆవశ్యకత, వాటి ప్రయోజనము మున్నగు పలువిషయాలను సభ్యులకు తెలియజేసిరి.

నిన్నటిరోజు సాయంకాలము పిఠాపురి నదీతీరమున నిర్మింపబడిన "నీవామందిర"పు ప్రథమవార్షికోత్సవము మైసూరు కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు శ్రీ యం. గోవిందరెడ్డి యం. ఎ. బి. టి. యల్. యల్. బి. (నిత్రయుర్గము) గారి అధ్యక్షతను జయప్రదముగా జరుపబడెను. (స్వ వి.)

పెనుగొండ

మే 1:—మొన్న ఇచ్చట జరిగిన బాంక్ బ్యాంకు డైరెక్టరుల ఎన్నికయందు ఈ క్రిందివారు డైరెక్టరులుగా ఎన్నుకొనబడిరి. శ్రీయుతులు ఆర్. సూరప్ప, పి. రామచంద్రరావు, జి. విరూపాక్షప్ప, కే. రఘునాథరావు, సింగరం మొదలియారుగారు, యం. రాజాసాహెబు. యస్. ఏ రాసాహెబు, మహమ్మదాలీ సాహెబుగార్లు, శ్రీ పి. రామచంద్రరావుగారు, బ్యాంకు అధ్యక్షులుగా పోటీలేక ఎన్నుకొనబడిరి

కుర్తుకోట నివాసులగు వే॥ మా॥ బ్రహ్మశ్రీ శ్రీ శ్యామశాస్త్రిగారు యీ పట్టణపు ప్రధాన దేవాలయమగు శ్రీ వడక రాయస్వామి దేవాలయమునందు నారికథా సప్తాహమును గావించుచున్నారు. (స్వ. వి.)

బెజవాడ

మే 1:—బెజవాడ డివిజనుకు సబుకలెక్టరుగా ఆర్. కర్పూర్ బి. సి. యస్ గారు వచ్చి చార్జి పుచ్చుకొనిరి.

న్యూ యిండియా స్పిన్నింగు ఇండస్ట్రీ ఆంధ్రశాఖ ఎన్నికలు జరిగి జి. వి. సుబ్బారావుగారు చైర్మెన్‌గాను, చల్లపల్లి సూర్యనారాయణగారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి.

బెజవాడ నగర శ్రేయోభిలాషి సంఘమువారి కృషివల్ల బెజవాడ గవర్నరుపేట పోస్టాఫీసునుండి వుత్తరములు బట్టువాడా చేయుటకు మంజూరుకాబడినవనియు కొద్ది రోజులలోనే బట్టువాడా మీదుగా పెట్టెపరనియు తెలియుచున్నది.

పేసంగి శెలవుల నిమిత్తం ఈరోజుతో సివిల్ కోర్టులన్నియు మూయబడెను. ఈ రోజే ఆఫీసు పనిచేయు రోజు అయియున్నది. (స్వ వి)

తెనాలిలో బియ్యం కొనుగోలు

తెనాలి, మే 1:—

తెనాలి రైసుమిల్లులలోనున్న బియ్యం 15,000 లబస్తాలు నిన్నటిరోజున పౌరసరఫరాల ఆఫీసరుగారు కొని తెనుగూరు కర్నూలు ప్రదేశములకు ఎగుమతి గావించిరి. (స్వ. వి)

రూ. 1000 బహుమానము

ఋతుస్రావం

మెన్సోలైఫ్ పిల్సు ఏ కారణంవల్ల యెంతకాలం ఋతుస్రావ లేకపోయిన ఋతుస్రావముకైనా ఒక్కరోజులో సరిచేసి, నెలనెలకు మళ్లీ అయ్యేటట్లు చుదర్శగలదు. వెల రు. 5-8-0. మ. పి. ఛార్జీ అదనం.

మెన్సోలైఫ్ స్పెషల్: దాన్ కేటుంటా ఋతుస్రావమును తిరిగి సమకూర్చును. గ్యారంటీ. ఖరీదు రు. 12-4-0.

జన్మనిగ్రహం

దంపతులకు పిల్లలు పుట్టకుండా శుండడానికి వస్తుకరమైన, సురక్షితమైన మార్గం. కెంపేర్లదాకా పూపీకత్తమందు. వెల రు. 3-4. శాశ్వతంగా పిల్లలు పుట్టకుండుటకు పూపీకత్తమందు వెల రు. 7-4. బాగా గుణమియ్యలేదని తెలిసిన పక్షమందు తిరిగి పంపివేయుటకు గ్యారంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి. 3 (2-79)

ఈ మందులలో యేవైనా పనిచెయ్యకపోతే బుజువుచేసినవారికి రు. 1000 లు బహుమతి

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A P. M.) Gwalimandi. LAHORE.

పేటీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతిము ననుసరించి గుణములు అర్థీకరింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మీమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ఉబ్బసము, సెగ, మధుమేహము

లకు దివ్యమైన ఔషధములు (మూలికలు) గ్యారంటీగా పనిచేయును. సీసా రు. 2-8-0 మాత్రమే.

శివన్ అండు కో, తణుకు.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY LTD.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 71 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన మరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

సేలం.

రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మెట్టమొదట చికిత్సనిపెట్టి, జీవకళల రోసులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:—

రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

తెల్లవారి పడకనుండి లేచు విధానము

ఈక్రింది మార్గమును అనుసరింపుడు:-

1 ఒడలు విరుచుట

2 శిరోజములు నట్టముగా పెరిగి యౌవనవంతముగా నుండుటకు నారికేళ కేశతైలమును బాగుగా తలకు రుద్దుట.

3 తరువాత బ్రష్‌తోగాని, దువ్వెనతోగాని గుబ్బలు. ఈ సువాసనయుతమైన నారికేళ కేశతైలము మీ కురులకు కాంతిని, మృదుత్వమును చేకూర్చును.

మీ కేశములు ఆరోగ్యవంతముగా, మనోహరముగా నుండుటకు ఎల్లప్పుడు సువాసనయుతమైన నారికేళ కేశతైలమును ఉపయోగించుడు. అన్ని గొప్ప అంగళ్ళలో దొరకును.

A TATA PRODUCT

నీసా మూతిపద్దనున్న నారింజ, బంగారువర్ణములు కలిగిన శీలు చూచుకొన్నచో యితర మాదిరీలకు మోసపోరు.

సువాసనగల టాంకో నారికేళ కేశతైలము

టామ్‌కో సేల్స్ డిపార్టుమెంటు, మదరాసు అండు సికింద్రాబాదు.

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం. బొంబాయివారిచే తయారుచేయబడినది.

స్కూలు పిల్లల కోసం



యుద్ధందలన విధిలేక మనము ఏమిత్యాగాలు చేయవలసి వచ్చినా సరేగాని బిడ్డలు యిబ్బంది పడకూడదని మనము కోర్తాము. కాని, ఒక్కొక కాగితము ముక్క దుర్వినియోగమయినప్పుడల్లా, బడిపిల్లల చదువుకు దెబ్బతగిలినదన్నమాటే.

ఇండియాలో కాగితం చాలా తక్కువగాడన్నది. ఇతర విధాల పొదుపు జరిగిన మీదట, స్కూలు పుస్తకాలూ నోటుబుక్కులూ అచ్చువెయ్యడం కూడా తగ్గించి వేయవలసి ఉంటుంది. కాగితాలు దండుగగా ఖర్చుచేస్తే పాఠశాలలలోని బిడ్డలకు కావలసిన కాగితానికి లోటు కలుగుతుంది. అందుచేత, మనమందరము కాగితము వాడుక తగ్గించుకొందాము. సన్మాన పత్రాలూ, అభినందన పత్రికలూ, దీపం బుట్టలూ, కాగితాల అలంకరణలూ, గాలిపటాలూ లేకుండా మనము గడుపుకోగలము. ఉత్తరాలు వ్రాయడం తగ్గించుకోవచ్చును. వ్యాపార వాణిజ్యాల వ్రాతకోతలలోను స్టేషనరీ వాడుకలో పొదుపుచేయవచ్చును. మనము మిగల్చగల ప్రతి కాగితం ముక్కకూడా మన బిడ్డల స్కూలు చదువుకు తోడుపడును.

ఇంతవఱకు ప్రభుత్వమువారు నిర్వర్తించినది ఏమనగా

1 గతరేస అటుమానసములో ప్రభుత్వము సివిల్ సిపాయిలకొరకు 6,000లు టన్నులు బరువుగల కాగితమునుతగ్గించినది.
2. అంతేకాకుండా వ్రాతకాగితము సరఫరా 100కి 60వంతునను, అద్దుకాగితముల సరఫరా 100కి 33వంతునను తగ్గించినది.
3. ఎక్కువ కాగితమును ఉత్పత్తి చేయుటకు ఆదేశాలు జారీచేయుటకుగా, వివిధశాఖలకు శాఖలకు కాగితములతోని రకములను చాలవరకు తగ్గించినది.

మనము విధిగా చేయవలసినది ఏమనగా..

1 పత్రికలు తక్కువగా వ్రాయవలెను: కవరులమీద మిక్కిలైన కాగితపు ముక్కలను అంటించవలెను.
2. అంగళ్ళలో సరకులు కొన్నప్పుడు, కాగితములలో చుట్టినట్టి యివ్వరాదనియు ఆ వస్తువులను పరిగ్రహించవలెను.
3. వ్యాపారములో మనము వాడెడు బిల్లులు, పారసులు మొదలగు కాగితముల పరిమాణమును తగ్గించవలెను. ఈ కాగితముల పైను ప్రకటనలు వ్రాయవలెను.
4. పొట్టి నామములు చేయవలసియుండినచో ఒక మాదు స్టాంపువేసిన ఉత్తరములను తిరిగి స్టాంపువేయరాదు. ఆ మాదుము కలదనో చేయవలెను. పిదప ఎవరికి ఉత్తరము వ్రాసితిలో వారు ఆ సమాచారమును అర్థము చేసికొనగలరు.

C. P. U. 200 TG.

సత్తెనపల్లి రైలు కేసు అప్పీలు

ముద్దాయిలకు శిక్షతగ్గింపు

(మా విలేకరుల సద్దనుండి)

బందరు, ఏప్రెలు 29:—

గుంటూరుజిల్లా సత్తెనపల్లికి చెందిన (1) బి. హెచ్. లక్ష్మీనరసింహారావు (2) ప్రభల రాధాకృష్ణమూర్తి (3) కందకట్ల నరసింహారావు (4) కొప్పరావూరి సూర్యనారాయణ అనువల్లగు ది 12.12.42 వ తేదీ రాత్రి సత్తెనపల్లి, రెడ్డిపాలెములమధ్య ప్రభుత్వము యొక్కయు, రైలువేగారియొక్క తెలి గ్రాము తీగెలను పరికరనియు, మూడు తెలి గ్రాము స్తంభములను పడగొట్టినందుకు, ఇన్సులేటరులను పగులగొట్టినందుకు పైన్నా రెండు ముద్దాయిలపై డి ఫెన్సు రూలు 35 (1) (బి), 35 (3) (4) క్రిందను, మూడువాల్లు ముద్దాయిలపై డి ఫెన్సురూలు 35 (1) (బి), 35 (4) క్రిందను నేరములు మోపబడెను. స్పెషల్ ఫస్టక్లాసు మేజస్ట్రేటుగారు ముద్దాయిలకు ఒక్కొక్కరికి 25 మాసములు కఠినశిక్షలు విధించియుండిరి.

అప్పీలులో శిక్షతగ్గుట

ఈ కేసులో ముద్దాయిలందరు అప్పీలుచేయగా కృష్ణా, గుంటూరు జిల్లాలకు స్పెషల్ జడ్జిగారైన శ్రీ యం. రామచందర్ గారు అప్పీళ్లను విచారించిరి. జడ్జిగారు నేరములను ఖాయపర్చుచూ, న్యాయము సరిగా జరుగుటకు 1, 2వ ముద్దాయిలకు ఒక్కొక్కరికి క్రిందికోర్టువారు విధించిన 25 మాసముల కఠినశిక్షను 12 మాసములకు 3, 4 వ ముద్దాయిలకు శిక్షను 25 మాసములనుండి 18 మాసములకును తగ్గించుచు యితరవిషయములలో అప్పీళ్లను డిస్మిస్ చేసిరి.

తెనాలిలో శిక్షలు, అరెస్టులు

తెనాలి, ఏప్రెలు 30 : —

తెనాలితాలూకా గోవాడివాస్తవ్యులను తాలూకా జాతీయయువజన సంఘ ప్రధాన కార్యదర్శియు నగు శ్రీ పావులూరి శివరామకృష్ణయ్యగారు స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ పతాకోత్సవం గావించినందులకు బహిరంగసభ గావించినందులకును ఇండియా రక్షణ చట్టం 38 (5) క్లాజు ప్రకారం 1 సం॥రం కఠినశిక్షయు, ఇండియా రక్షణ చట్టం 56 (4) క్లాజుప్రకారం 6 మాసముల కఠినశిక్షయు రెండుశిక్షలు ఏకకాలమున కలిపి అనుభవించులాగున నేడు స్పెషల్ మేజస్ట్రేటుగారు తెనాలి ముకాములో తీర్పు జెప్పిరి.

శ్రీ యం. అనంతనాగబనవ పున్నయ్యగారికి శిక్ష

తెనాలితాలూకా మంగళగిరి వాస్తవ్యులును కాంగ్రెసుప్రచారకులు నగు శ్రీ యన్లి పల్లి అనంతనాగబనవ పున్నయ్యగారు లోగడ తెనాలితాలూకాలో కాంగ్రెసుప్రచారము గావించుచు నిషేధ కరపత్రములు పంచుచున్న సందర్భంలో తెనాలితాలూకా పోలీసువారు వారిపై ఇండియా రక్షణచట్టం ప్రకారం కేసును దాఖలుచేసియుండిరి. నాటినుండియు నేటివరకు శ్రీ వెంకటరామయ్యగారు కనుపించకుండా వుండిరి. నిన్నటిరోజున వారి స్వగృహములోనుండగా తాలూకా సబ్ఇన్స్పెక్టరు పి. రామారావు నాయుడుగారు వారి సిబ్బందితో వెళ్లి అరెస్టుగావించి తెనాలి సబ్ జైలులో రిమాండు నందుంచిరి.

పాలకొల్లులో అన్నదానం

పాలకొల్లు, ఏప్రెలు 28:—

ఈమధ్యను జరుపబడిన శ్రీ రామనవమి ఉత్సవముల సందర్భములో వివిధసంస్థలవారు తాము నిర్మించిన నిలువపందిళ్లలో పేదలకు అన్నదానము చేయవలెని అన్ని సంస్థల వారు నున్న ఆలోచించి ప్రతిసంస్థవారికిని 2 బస్తాలు బియ్యము చొప్పునను పేదలకు పేదలకు అన్నదానము చేయుటకు నిశ్చయించుకొనిరి. ఆదివారంరోజున అప్పన అన్నగారున్న, నిన్నటిరోజున శ్రీ సత్యనారాయణ, యింకనాయకులు గాన్లి మేడిపోరుటను శ్రీ పాండురంగ బాలభక్త సమాజంవారున్ను 10 బస్తాల బియ్యం వారి వారి పందిరిందగల అన్నదానము చేసిరి.

బందరులో పేదలకు బియ్యపు డిపోలు

కమిటీ స్థాపన

బందరు, ఏప్రెలు 28:—

బందరులో పేదలకు చౌకగ బియ్యము అమ్ముటకు డిపోలు పెట్టు సందర్భమున మునిసిపల్ కౌన్సిలుహాలునందు వర్తకుల సభ నిన్న సాయంకాలము జరిగెను. బందరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారైన శ్రీ టి. మణ్మథము మెదలియారుగారు అధ్యక్షత వహించిరి. ఒక కమిటీ ఏర్పాటుచేయబడెను.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు అధ్యక్షులుగను, బియ్యముకొని బియ్యము డిపోలను నడుపుచేయుటకుగాను ఆనరరీ కార్యదర్శిగ శ్రీ గజ్జల శ్రీరామమూర్తిగారును జాయింటు కార్యదర్శిగ బందరు తహసీల్దారుగారైన శ్రీ శ్రీకాకాళపు కోటేశ్వరరావుగారును, కోశాధిపతిగ శ్రీ కూనపరెడ్డి వీరరాఘవయ్యనాయుడుగారును, వీరుగాక యింకా 14 మందితో కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది.

డిపోలు మూడును (1) రాబర్టుసన్ పేటస్కూలులో శ్రీయుతులు కంతేటి ఆంజనేయులు, పాలకుర్తి కోటభద్రి, కొప్పర్తి పుల్లయ్యగార్ల సూపరువిజన్‌లోను, (2) ఇసునూరులోను శ్రీయుతులు తటవర్తి బాగపోతరావు, ఉదయగిరి గోపాలకృష్ణయ్య, జల్లు నరసింహమూర్తిగార్ల యాజమాన్యమున (3) రుస్తుంబాదాలో శ్రీయుతులు జల్లు మాణిక్యాలరావు, నిన్నకోట బాలకోటియ్య సాయుడు, పల్లపోతు సుబ్బారావుగార్ల ఆజమాయిషీక్రిందను ది 1-5-1943 వ తేదీ నుండి నడుపబడును.

సెలకు రూ. 12/-లో అంతకు తక్కువ సంపాదనగల కుటుంబములకు తహశీలుదారుగారు రేషనింగుకార్డుల నిత్తురు. రేషనింగు కార్డు తీసుకొన్నవారు బియ్యము ఏరోజు కారోజే తెచ్చుకొనవచ్చును, లేదా 7 దినములకు ఒక్కసారే ఏడవరోజున తీసుకొనవచ్చును. అటుల ఏడురోజులైన తర్వాత బియ్యము గత ఏడురోజులవి మురిగిపోవును. అనగా ఇవ్వరు. ఈ విధముగా తీర్మానించబడెను. (స్వ. వి)

ప్రథమ ఆంధ్రరాష్ట్ర ఎరుకల మహాసభ

గుంటూరు, ఏప్రెలు 27:—

25-4-43 తేదీ ఆదివారం పెద్దకాకానిలో శ్రీ పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరిగారి అధ్యక్షతక్రింద పైసభ జరుపబడెను.

నూతనసంవత్సరమునకు ఈ క్రిందివారు కార్యనిర్వాహకవర్గముగా ఎన్నుకొనబడిరి. అధ్యక్షులు శ్రీ దేవరకొండ హనుమంతరావుగారు, ఉపాధ్యక్షులు శ్రీ శ్రీరాము రామస్వామిగారు, శ్రీ సింగం నూకయ్యగారు, ప్రధానకార్యదర్శి శ్రీ రామేశ్వరం నాగయ్య, కోశాధిపతి శ్రీ యం. సి. బాబురావుగారు సంయుక్త కార్యదర్శులు, శ్రీ పొన్నా సత్యనారాయణగారు, శ్రీ రసపుత్ర నాగభూషణంగారు. (స్వ. వి.)

కవిసార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారికి సన్మానము

దేవరపల్లి, ఏప్రెల్ 27:—

ఈ నెల 25 వ తేదీన కవిసార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారి జన్మగ్రామమగు పు॥ గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకా దేవరపల్లిగ్రామ వాస్తవ్యులు కవిగారికి ఘనసన్మానముసగిరి. ఈ సభకు ఆగ్రామమునందే జన్మించిన మరియొక ప్రముఖులు మద్రాసులోని ఇండియను మెడికలుస్కూలు ప్రిన్సిపాలు డా॥ పి. వి. కృష్ణారావుగారు అధ్యక్షతవహించిరి.

ప్రథమమున 14 జతల ఎద్దులు లాగిన బండిలో కవిగారు అధ్యక్షుడు గ్రామవీధులందు ఊరేగింపు చేయబడిరి. పిమ్మట సభలో సన్మానపత్రము సమర్పింపబడెను పలువురు ప్రముఖులు కవిగారిని ప్రశంసించుచు మాట్లాడిరి. కవిగారి ప్రత్యుత్తరముతోను అధ్యక్షుని శుభదివాక్యాలతోను సభముగిసెను. (ఉ. వి)

గుంటూరుమండల వేదప్రవర్తక విద్వత్పరీక్షా సభ

తెనాలి, ఏప్రెలు 10.—

1943 సం॥ మే 9, 10, 11 తేదీలలో శ్రీ శంకరజయంతి మహోత్సవసందర్భ పురస్సరముగ రేపల్లెతాలూకా ఆరేపల్లి అగ్రహారములో బ్రహ్మశ్రీ పన్నపల్లి వంకట సుబ్రహ్మణ్యంగారి యాహ్వానముక్రింద సభాసమావేశము గావింపబడును. అందు వేద విద్యార్థుల పరీక్షలును, అధ్యాపకుల స్వాధ్యాయ పాండితీ ప్రదర్శనమును జరుపబడి అధ్యాపకులకు సత్కారములును విద్యార్థులకు బహుమతులు నొసంగబడును. అని కార్యదర్శి నేతిసీతారామయ్యగారు వ్రాయుచున్నారు.

ఆంధ్రవైద్యమండలి

తెనాలి, మే 1:—

కొత్తపేటలో 8 వ మే ని జరుగునని నిశ్చయింపబడిన పై మండలి స్థాయిసమితి సమావేశము నిలుపుదల చేయబడెను. అని ఆంధ్ర లక్ష్మీపతిగారు తెలుపుచున్నారు.

విల్లర నాణ్యేముల కేసుల అప్పీళ్లు

బందరులో కొందరి శిక్షలు రద్దు

బందరు, ఏప్రెలు 28:—

బందరు సబుడివిజనలు మేజస్ట్రేటుగారు డిఫెన్సు రూలు 90 (3) క్రింద చిల్లరనాణ్యెముల ప్రోగుచేసి వ్యాపారమునకు కొనలేనన మొత్తముకన్న హెచ్చు మొత్తములనుంచి నేరముచేసిరని (1) కొప్పర్తి ఘంటయ్య, (2) చుండూరు సూర్యనారాయణ, (3) చిట్టూరి సత్యనారాయణగార్లకు ఒక్కొక్కరికి రూ 200/- లు జుల్మానా, జుల్మానా చెల్లించనిఎడల మూడు మాసములు కఠినశిక్ష విధించిన కేసులలో ముద్దాయిలు కృష్ణాజిల్లా సెషన్ సుకోర్టులో అప్పీలు దాఖలుచేసిరి. సెషన్సుజడ్జిగారైన శ్రీ యం. రామచందర్ గారు అప్పీళ్లను విచారించి ఈరోజున తీర్పు చెప్పిరి. కొప్పర్తి ఘంటయ్య కేసులో ముద్దాయికి బెనిఫిటు ఆఫ్ డౌటునిచ్చిరి చుండూరు సూర్యనారాయణ కేసులో డిఫెన్సు రూలు 90 (3) క్రింద నేరము చేసినాడనిస్థిరపర్చుటకు తగినంత అవకాశములను అనుమాన రహితముగ ప్రాసిక్యూషన్ వారు రుజువుచేయలేదనియు, అందుచే ఈ ఇద్దరు ముద్దాయిల అప్పీళ్లు కోర్టువారు ఒప్పుకొనుచూ, క్రిందికోర్టువారు విధించిన జుల్మానాలు కట్టినఎడల ముద్దాయిలకు వాపసుచేయవలెనియు, పోలీసువారిచే పట్టుకొనబడిన చిల్లర నాణ్యెములను ముద్దాయిలకు యిచ్చివేయవలెనని ఆర్డరుచేసిరి.

చిట్టూరి సత్యనారాయణ కేసులో సబుడివిజనల్ మేజస్ట్రేటుగారు సూచించినటుల 397 కాన్లు ముద్దాయికి వ్యాపారములో వాటంతట అవి వచ్చుటకు అవకాశముండదనియు, యీ కాన్లలోని రాగి లోహమునకు ఖరీదు జాస్తిగావచ్చును గనుక వాటిని రాగిక్రింద అమ్ముటకు అవకాశమున్నదనియు ఈ విధమునకు మామూలుగా వర్తక సరళికి కావలసిన నాణ్యెములకన్న హెచ్చు నాణ్యెములున్నవని జడ్జిగారును అభిప్రాయమిచ్చుచూ, క్రిందికోర్టువారు స్థిరపర్చిన నేరమును ఖాయపర్చిరి. కాని శిక్ష హెచ్చుగా యున్నది యని జడ్జిగారు అభిప్రాయపడి శిక్షను రూ 200/- ల జుల్మానాను రూ 100/- లకును తేనియడల ఆరు వారముల కఠినవైదు క్రిందకు తగ్గించి ముద్దాయిల అపీలును త్రోసివేసిరి. (స్వ. వి.)

బందరులో కలరా

బందరు, ఏప్రియల్ 28:—

శ్రీ రామనవమి ఉత్సవములకు భద్రాద్రికి పల్లి యితరజిల్లాల ప్రజలు తమ స్వదేశములకు తిరిగి వెళ్లునప్పుడు బందరుకు రాగా, స్థానిక మునిసిపల్ హెల్తు సిబ్బందివారు, యాత్రికుల కందరికి కలరా ఇనాక్యులేషన్ చేసిరి. అప్పుడు చిలకలపూడిలో దిగిన ఒక యాత్రికునికి కలరాతగులగా ఆస్పత్రిలో చేర్చిన రోజుననే మరణించెను.

కైకలూరు తాలూకానుండి బందరులో కలందపాలెం పేటకు వివాహము నిమిత్తము వచ్చిన పెండ్లివారిలో అయిదుగురకు కలరా వ్యాధి కనుపడగనే వారివందరిని కవర్నమెంటుఆస్పత్రికి హెల్తుడిపార్టుమెంటువారుపంపిరి. కాని ఒకరియమాత్రమే చనిపోయిరి. పట్టణములో మునిసిపల్ హెల్తు డిపార్టుమెంటువారు కలరా ఇనాక్యులేషనులు విరివిగా చేయుచున్నారు. ప్రత్యేకించి కలరా వ్యాపింపకుండునటుల ఇనాక్యులేషనులు చేయుటకు అదనముగా త్రొత్త సిబ్బందిని ఏర్పాటు చేసిరి. (స్వ. వి)

ఏర్పేడులో శ్రీ సనాతన వేదాంతజ్ఞాన సభా వార్షికోత్సవము

ఏర్పేడు, ఏప్రెలు 28:—

మార్చి 21, 22, 23 తేదీలలో చిత్తూరు జిల్లా శివగిర్యాశ్రమమున పై ఉత్సవము జయప్రదముగ జరుపబడినది. జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, అధ్యక్షతవహించిరి. సభకు దూరదర్శనయంత్రము నర్పబడినది. అన్నప్రదానము సర్వజనులకు విరివిగ జరిగినది. మూడవరోజున మదరాసు వాస్తవ్యులగు శ్రీయుత పొన్నేరి శ్రీరాములుశ్రేష్ఠిగారు వచ్చినవారందరి జనులకు అన్నప్రదానము చేయించిరి. రెండవరోజున స్త్రీలసభకూడ జరుపబడెను. శ్రీమతి లంకా భాగీరథి అమ్మగారు అధ్యక్షతను వహించిరి. (ఉ. వి)

పాలకొల్లులో పంచదారకు గిరాకి

పాలకొల్లు, ఏప్రెలు 28:—

ఈమధ్యను పంచదార దొరకక ప్రజలు యిబ్బందిపడుచున్నారు. ఏ రుకాణములో దరియాప్తుచేసినను పంచదార లేదనే మాట తప్ప ఉన్నదని ఎవరూ చెప్పుటలేదు. (స్వ. వి)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 3.—		1-0 నం
పవరను 1-కి	(బోరు ధర)	70-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	70-4-0
పెట్లా బంగారు	(తులం)	48-0-0
గోల్డు యూసా తులము 1 కి		97-0-0
వీసు వెండి తులము 100-కి (రెడి)		138-0-0
వెండి తులం	1-కి	1-6 0

చవుక నూలు మాట ఏమిటి

స్టాండర్డు బట్టగూర్చి రేపల్లె చేనేతసంఘ తీర్మానములు

రేపల్లె, మే 1:—

నిన్నటిదినము, అయిలపరములో రేపల్లె తాలూకా చేనేత పారిశ్రామికుల కార్యకర్త సమావేశము శ్రీ కవుతరపు వెంకటరామమూర్తిగారి అధ్యక్షత్రింద సమావేశమై యీ దిగువ ముఖ్యమైన తీర్మానములు గావించెను.

నూలు ధరలు

యుద్ధము నెపమున విపరీతముగా పెరిగిన నూలుధరల కంట్రోలు యింతవరకు చేయకున్నందులకు చింతిల్లుచూ, వెంటనే నూలు ధరలను కంట్రోలు చేయుటగాని, లేక ప్రభుత్వపు ఏజన్సీలద్వారా నూళ్లను ప్యాకల్ రేటు ప్రకారం చేనేత పారిశ్రామికుల కమ్మించుటగాని చేయవలసినదిగా ప్రభుత్వమువారిని యీ సంఘమువారు కోరుచున్నారు.

స్టాండర్డు గుడ్డ

కేంద్రప్రభుత్వమువారి "మిల్లు స్టాండర్డు క్లాత్ ప్రణాళిక"ను యీ రాష్ట్రములో అమలుపరచకుండుటకు మద్రాసు ప్రభుత్వమువారు సంకల్పించియున్నందుకు మద్రాసు ప్రభుత్వమువారి ఈ సంఘమువారు అభినందిస్తున్నారు కాని రాష్ట్రీయ ప్రభుత్వమువారు సంకల్పించియున్నటుల యీ రాష్ట్రములో యింతవరకు స్టాండర్డు క్లాత్‌ను చేయగ్గాలపై తయారుచేయించుట ప్రారంభించక ఆలస్యము చేయుచున్నందులకు చింతిల్లుచు, వెంటనే స్టాండర్డు క్లాత్ చేనేత సహకారసంఘముల ద్వారానూ, ప్రభుత్వపు నేత కేంద్రముల ద్వారానూ తయారుచేయించి, ప్రజాసామాన్యమునకు అలభ్యము కాకుండా చౌకబట్టను అందించవలసినదిగా ప్రభుత్వమువారిని యీ సంఘమువారు కోరుచున్నారు.

సాయంత్రము, శ్రీ వివేకవర్ధనీ గ్రంథాలయమువద్ద శ్రీ కవుతరపు సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను చేనేత పారిశ్రామికులసభ జరుపబడెను. శ్రీ చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ కార్యదర్శిగారైన శ్రీ ప్రగడ కోటయ్యగారు, రేపల్లె తాలూకా చేనేత పారిశ్రామికుల సంఘముయొక్క కార్యదర్శిగారైన దేవి భావనారుషి, ఆకురాతి వెంకటరత్నంగార్లు మాట్లాడిరి. (స్వ. వి.)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 3:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

త్రొత్తరకం మెషికొప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	91-0-0	91-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి	చెక్కురకం	175-0-0
ఎక్స్‌పెల్లర్	182-0-0	183-0-0
టెంకాయనూనె 28 పౌనులు గల డబ్బా 1-కి	17-10-9	17-12-9
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		215-0-0

చక్కెర

కాన్పూరు	43-7-6	43-11 9

స్వదేశి మిల్లు నూలు

మద్రాసు, మే 3:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ.	పై
64/2 నిప్పాన్ చులవరకం	37-0-0	
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ) (150 నెం. 1)	స్టాకులేదు ,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రెయాన్ నూలు		స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	27-6-0	
40 నెం. (5 పౌనుకట్ట) బూడిదరంగు	22-8-0	
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	33-0-0	
80 నెం (5 పౌనులు)	53-4-0	
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)		స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	27-4-0	
40 నెం రంగవిలాస్ (10 పౌ)		స్టాకులేదు
40 నెం కామధేను (10 పౌను)	44-6-0	
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	33-8-0	
60 నెం కొత్తారి	33-0-0	
60 నెం ఇతర రకాలు (5 పౌ)	31-1-0	
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	32-2-0	
80 నెం. పయనీరు (5 పౌనులు)		స్టాకులేదు
80 నెం.	54-8-0	
100 నెం. పయనీరు ,,		స్టాకులేదు
,, ,, ఇతర రకాలు		,,
28 నెం (10 పౌ)	34-0-0	
80 నెం ,,	35-8-0	
82 నెం ,,	36-4 0	

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి.
ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించవలసినది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

రూ. 1,000 పందెం
అద్భుతమైన పరిశోధన
మాజిక్ ఉంగరం (ఉచితము)
ఈ ఉంగరం కనికట్టువిద్య ననుసరించి తయారుచేయబడినది. మానవాతీతమైన పనులెన్నో చేస్తుంది. ఈ ఉంగరాన్ని ధరించిన వారి, తమకోరిక యెంత అసాధ్యమైనదైనా సాధించగలుగుదురు. ఆదిశర్వరోగాలు, కష్టాల నుంచి కాపాడుతుంది. వ్యాజ్యం, ఉద్యోగాలలో జయించి, మితిలేనంతడబ్బు సంపాదింపగలుగుదురు. వెల రు. 1/15 రు. 5 లకు 3, రు 18 లకు 12. గుణం లేదని బుజువుచేస్తే ఖరీదు వాపసు చేయబడును.
ఉదయం:—కేవలం ఉదయం మంగళ 0-11-0 లు పిల్లలకు అర్ధరాగాని లేక ఎం ఒ. ద్వారాగాని పంపిన మొదటి 100 మంది ఖాతాదార్లు ఉదయం A(2-81)
MOHNI BHANDAR,
P. B. No. 233, (A. P. M.) Lahore.

అద్భుత ఫలితాలు
కోల్పోయిన ధాతుపుష్టిని తిరిగి సంపాదించుకొనాలని, ప్రతి మానవుడు, సృష్టి ఆరంభం నుంచి కోరుకొని మెండుగానున్నది. శరీరముయొక్క అంగములకు నిగ్రహశక్తినిచ్చుటకు, "స్పెషల్ నిక్సాల్" ముఖ్యమైనది. అది మనస్సును, నరాలను, రక్తనాళాలను పటుత్వాన్ని కలిగించి, దేహదారుఢ్యతను, రక్తాన్ని వృద్ధిచేసి, జీర్ణాశయానికి, మూత్రపిండాలకు బలం చేకూర్చును.
వెల పెద్దసైజు రు. 10/- చిన్నసైజు రు. 12/8
పోస్టేజిస్టిర్బ్యూటర్లు:— నెం. 2.
NASH & ELLIS,
(9) PROSPECT CHAMBERS
Annexe Fort, Bombay.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధి

ఖమ్మం మెట్టుకు న్యూస్ వెండరు కావాలి
నైజాం ఇలాకా ఖమ్మం మెట్టు మరియు పరిసరగ్రామాలలో మా పత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావాలి. రూ. 200/- ధరావతు చెల్లించగలవారే దరఖాస్తులు పంపవలెను.
మేనేజరు, ఆంధ్రపత్రిక.

నిడదవోలుకు న్యూస్ వెండరు కావాలి
నిడదవోలు మరియు పరిసర గ్రామాలలో మా పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావాలి. రూ 200/- ధరావతు చెల్లించగలవారే దరఖాస్తులు పంపవలెను.
మేనేజరు, ఆంధ్రపత్రిక.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.
సీజన్ డిపాజిట్లు
ఈబ్యాంకు హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఈ దిగువ తెలిపిన వడ్డీపైన రు 10,000 లు అంతకు పైబడిన మొత్తములకు సీజన్‌డిపాజిట్లు తీసుకొనబడును.
సంవత్సరానికి 2% చొప్పున 3 మాసములకు
సంవత్సరానికి 2½% చొప్పున 4, 5 మాసములకు.
ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరీ.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.
అహ్మదాంజన్ డిపో, పెంకటూరు సిటి.

చెవుడు
"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టు పట్టి ఒక గొప్ప అద్భుతమైన త్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరములవలన గాని, నరములబలహీనతవలనగాని, గొంతువపవలన గాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్ల గాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును. చీము కారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఔషధమునుచే చేసుకొనేటు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 5 పోస్టేజి అ.12.
ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 16, టేలర్స్‌రోడ్డు, కీల్పాక్, మద్రాసు.

త్వరపడుడు! వెట్టుబడిదార్లకు మంచి తరుణము!!
ది హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు
కంపెనీ, లిమిటెడ్, మచిలీపట్టణము.
(ఇంతకుపూర్వము హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.)
వాటాదారుల కంపెనీగా కంపెనీలచట్టము 67 సెక్షన్ ప్రకారము రిజిస్టరీ చేయబడినది.
అధికారము పొంది జారీచేయబడిన మూలధనం ..... రూ. 5,00,000
ఈ క్రింది విధముగా విభజించబడినది.
కంపెనీ పట్టాదారులకు వాటా 1-కి రూ 25 ల వంతున ..... ,, 2,50,000
ఇతరులకు వాటా 1-కి రూ 100 ల వంతున ..... ,, 2,00,000
డిబెంచరు హోల్డర్ల ఉపయోగము నిమిత్తము 4% క్యుములేటివు రిడీమబుల్ ప్రిఫరెన్సు వాటాలు వాటా 1-కి రూ 100 ల వంతున ,, 50 000
దరఖాస్తుతో చెల్లించవలసినది అయిదవవంతు. ప్రవేశరుసుము వాటా 1-కి రు. 1 వంతుసగాక అల్లాటు మొదలు కాగానే చెల్లించవలసినది అయిదింట రెండు వంతులు. తరువాత కాలుప్రకారము మిగిలిన మొత్తము
వివరములతో కూడిన వాటాల ప్రాస్పెక్టస్ పట్టు గోదావరిజిల్లా మాయిలు స్టాకు కంపెనీ లిమిటెడ్ స్టాక్‌బ్రోకర్లకు 26-4-43 వ తేదీ ఫైలు చేయబడినది.
వలయువారికి కోరినయెడల దరఖాస్తుఫారముతో సహా పంపబడును.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.